వివరాలు 2లో..








# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 25, ఫిబ్రవరి 2024 16 పేజీలు






# తల్లులకు... జననీరాజనం

- -వన ప్రవేశం చేసిన వనదేవతలు
- -కొలువుదీరిన సమ్మక్క సారమ్మ
- -వైభవంగా దేవతల గమ్యస్థానాలకు తరలించే పండుగ
- -మొక్కులు తీర్చి దీవెనలు పొందిన కోట్లాది మంది భక్తులు
- -అంతా సిద్ధమై భక్తుల సేవలో తరించిన ఉన్నతాధికారులు
- -ఇంకా కొనసాగుతున్న భక్తుల రాక

మేడారం, ప్రభాతవార్త ::

నాలుగు రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహించిన మహాజాతర పండుగ శనివారంతో దేవతల వనప్రవేశానికి పునాదిగా నిలిచింది. గద్దెలపై కొలువు దీరిన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు దేవ, దేవతలను గమ్యస్థానాలకు చేర్చేందుకు రాత్రి 6 గంటలకు పూజార్లంతా పయనమై గద్దెలకు చేరుకున్నారు. ఇందులో భాగంగానే పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో సమ్మక్క సారక్క పూజారులు, ప్రధాన పూజారి మునేందర్ ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత ఆడబిడ్డలు మొక్కులు చెల్లించారు. డోలు వాయిద్యాలతో ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అక్కడి నుండి గుడికి బయలుదేరి వెళ్కారు. సమ్మక్క గుడిలో పూజారులు, గ్రామపెద్దలు సమ్మక్క దేవతకు ఇష్టానుసారంగా మొక్కులు సమర్పించారు. మహాజాతర పండుగ సందర్భంగా ఏమైనా పొరపాట్లు జరిగి ఉంటే క్షమించమని వేడుకున్నారు. అక్కడి నుండి బయలుదేరి గద్దెలకు చేరుకున్నారు. పోలీసులు రూప్ పార్టీ బందోబస్తు నడుమ గద్దెలకు వెళ్కారు. మహాజాతర పండుగ సందర్భంగా చిలకలగుట్ట నుండి సమ్మక్క దేవతను కుంకుమ భరణి రూపంలో గద్దెలపై ప్రతిష్ట చేశారు. అదే కుంకుమ భరణిని వన ప్రవేశం సందర్భంగా..

# జన జాతర సక్సెస్

- -అధికారుల నిర్లక్ష్యం... పోలీసుల ఓవర్ యాక్షన్
- -ట్రాఫిక్ జామ్‌తో రోజంతా ఇబ్బంది పడ్డభక్తులు
- -జాతరలో అన్ని తానైన మంత్రి సీతక్క
- -భక్తుల అసౌకర్యాలకు క్షమాపన కోరిన మంత్రి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఆసియా ఖండంలోనే అతిపెద్ద కుంబమేళ జాతరగా పేరున్న మేడారం జనజాతర శనివారం మేడారం గద్దెల నుండి తల్లులు వనంలోకి తిరుగు ప్రయాణం కట్టడంతో జాతర మహాజనజాతర ముగిసింది. గత నెల రోజుల నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ జాతర విజయవంతం అయింది. జాతర సక్సెస్ అయిన ప్పటికి అధికారుల నిర్లక్ష్యంతో పాటు పోలీసుల ఓవర్ యాక్షన్‌తో సాధారణ భక్తులు ఇబ్బంది పడ్డారు. న్యూస్ కవరేజ్‌కు వెళ్లిన పాత్రికేయులపై శుక్రవారం పోలీసులు దురుసుగా ప్రవర్తించడంతో జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. మొదట బాగనే ఉన్నప్పటికి శుక్రవారం రోజు తల్లుల దర్శనానికి భక్తకోటి పోటెత్తగా పస్త్ర, తాడ్వాయి, మేడారం వరకు శుక్రవారం రోజంతా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం చేస్తున్న భక్తులు ట్రాఫిక్ జామ్ అవ్వడంతో గంటల తరబడి వాహానాలు రోడ్లపై నిలువడంతో భక్తులు పలు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. గతం కంటే ఈ ఏడు ప్రయాణికుల సౌకర్యార్థం 6వేల బస్సులను ఏర్పాటు చేయగా భక్తులను జాతరకు తీసుకొచ్చే విషయంలో ఆర్టీసి అధికారులు తలమునుక లైనప్పటికి శుక్రవారం రోజుల అధికారులు విఐపి, వీవీఐపి






వివరాలు 2లో..

# బీసీ ఉద్యమానికి అండగా ఉంటాం

-మాజీ మంత్రి హరీష్‌రావు



ప్రభాతవార్తప్రతినిధిహన్మకొండ:

తరతరాలుగా ఉత్పత్తి, శ్రమలో పాల్గొంటూ సమాజానికి ఎంతో సేవ చేస్తున్న బీసీలకు అండగా ఉంటామని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. చట్టసభల్లో బీసీల

16 పేజీలో

# తల్లులకు జననీరాజనం...!

**మొదటి పేజీ తరువాయి :**

సందర్భంగా దేవుని కుండలను గద్దెలపై ఉంచి కుంకుమ భరణి రూపంలో ఉన్న సమ్మక్కను తీసుకుని చిలకలగుట్టకు పయనమయ్యారు. కిలో మీటర్ దూరంలో ఉన్న చిలకల గుట్టకు చేరుకుని యధాస్థానంలో ఉన్న కుంకుమభరణిని ఉంచుతారు. రాత్రి 9 నుండి 10 గంటల నడుమ పూజారులు అంతా ప్రత్యేక పూజలు నిర్వహించి మళ్ళొచ్చే రెండేండ్లకు ఒకసారి జరిగే మహా జాతర పండుగకు వచ్చి దర్శిస్తామని మొక్కులు సమర్పించారు. అక్కడి నుండి బయలుదేరి గమ్యస్థానాలకు చేరుతారు. దేవతలను గమ్యస్థానాలకు తరలించే క్రమంలో పగిడిద్దరాజు (సమ్మక్కభర్త)ను పెనక వంశస్తులైన పూజారులు పగిడిద్ద రాజును తీసుకుని





దోలు వాయిద్యాలతో గోవిందరావుపేట మండలంలోని లక్ష్మీపురం చేరుకున్నారు. శనివారం రాత్రికి అక్కడ విడిది చేసి మరుసటి రోజైన ఆదివారం నాడు అక్కడి నుండి కదిలి లింగాల, గుండాల మీదుగా పూనుగొండ్లకు చేరుకుంటారు. పగిడిద్దరాజు ఆలయంలో ప్రతిష్ట చేసి మొక్కులు



సమర్పించారు. అదేవిధంగా గద్దెలపై ప్రతిష్ట కాబడిన గోవిందరాజును కాక వంశస్తులైన పూజారులు తీసుకుని ఊరట్టం మీదుగా అర్ధరాత్రి సమయంలో కొండాయికు చేరుకున్నారు. పూజలు నిర్వహించి మరుసటి రోజు ఆదివారం పండుగ చేస్తారు. ఈ క్రమంలో సమ్మక్క కూతురు అయిన సారలమ్మను కాక వంశస్తులైన పూజారులు గద్దెలపై నుండి ప్రధాన పూజారులు అయిన కాక సారయ్య, కాక శ్యాం, కాక కిరణ్ డోలువాయిద్యాలతో కదిలించి కన్నెపెల్లికి చేరుకున్నారు. ఈ విధంగా నలుగురు దేవతలు క్రమాధిక్రమంలో గమ్యస్థానాలకు చేరుకున్నారు. లక్షలాది మంది భక్తులు చివరి రోజు అయిన శనివారం రోజు రాత్రి వరకు దేవతలంతా వన ప్రవేశం చేసే వరకు వేచి ఉన్నారు. దేవతలు పయనమై వెళ్ళే క్రమంలో గద్దెల ముందట దేవతల



దీవెనలను పొందారు. రెండేండ్లకు ఒకసారి జరిగే జాతరకు మళ్ళీ వస్తామని మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీవో అంకిత్, అదనపు కలెక్టర్ శ్రీజ, జిల్లా ఎస్పీ శబరీష్, డీపీవో వెంకయ్య, ఎండోమెంట్ ఈవో రాజేందర్, తహసిల్దార్ తోట రవీందర్ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం మేడారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమ్మక్క-సారలమ్మ తల్లుల దీవెనలతో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా ఆ తల్లుల దీవెనలు ప్రజలందరిపై ఉండి సుంఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.

## మేడారం జాతరలో విఐపీలకు పెద్ద పీట

**విఐపీలు ఫుల్, సామాన్య భక్తులు నిల్**

**విఐపీలకే ప్రాధాన్యమిస్తున్నారా**

**దర్శనం చేసుకోకుండానే తిరుగు ప్రయాణం**

*మంగపేట ఫిబ్రవరి24, ప్రభాతవార్త*



మేడారం మహా జాతరలో విఐపీలకు పెద్ద పీట వేశారని సామాన్య భక్తులకు వనదేవతల దర్శనం ఇబ్బంది కరంగా ఉందని భక్తులు పేర్కొంటు న్నారు. జాతరలో విఐపీలతో క్యూ లైన్లు కిటకిట లాడు తున్నాయి, సామాన్య భక్తుల క్యూ లైన్లు భక్తులు లేక విలవిలపోతున్నాయి. ఈజాతరలో చూస్తే విఐపీలకే పెద్ద పీటవేసినట్లు కనిపిస్తుంది. విఐపీ, వివిఐపీ పాసులు తీసుకున్న భక్తులు వారికి కేటాయించిన క్యూలైన్లో నుండి నేరుగా అమ్మవార్ల దర్శనానికి వెళ్ళుతున్నారు. సామాన్య భక్తులు క్యూలైన్లో గంటల తరబడి వేచిఉండి అక్కడకు వెళ్ళే సరికి అక్కడ ఉన్న భక్తులు రద్దీ ఎక్కువగా ఉండటంతో అమ్మవారి బంగారం తీసుకోకుండానే, అమ్మవార్ల దర్శనం చేసుకోకుండానే చాలా మంది భక్తులు దూరంగా ఉండే వెను దిరుగుతున్నారు. సామాన్య భక్తుల కన్నా విఐపీలే ఎక్కువయ్యారని భక్తులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

# మేడారం జన జాతర సక్సెస్

**మొదటి పేజీ తరువాయి :**

వాహనాలను జాతరలోనికి అనుమతించడంతో ఈ ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడినట్లు అధికార వర్గాలు ప్రకటించాయి. గత ప్రభుత్వం కంటే సౌకర్యాలు, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించినప్పటికి ఎక్కడికక్కడే జాతర లోపం కొట్టచ్చినట్లు కనిపించింది. సుమారు కోటి 50లక్షలకు పైగా భక్తులు తల్లులను దర్శించుకోగా బాత్రులు, మరుగుదొడ్లు సరిపోను లేక భక్తులు ఇబ్బంది పడ్డారు. నీటి సౌకర్యం కూడా సరిగ్గా లేకపోవడంతో భక్తులు అసహనం వ్యక్తం చేశారు. జనం ఒక్కసారిగా తండోప తండాలుగా రావడంతో అధికారుల అలసత్వం, భక్తులను కట్టిడి చేయడంలో అధికారులపై విమర్శలు ఉన్నాయి. ఈ సారి జాతరలో పోలీస్ అధికారుల ఓవర్ యాక్షన్, తమ కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులను, పరిచయస్తులను, వీఐపీ లైన్ల ద్వారా పంపించడంతో సాధారణ భక్తులు నానా నరకయాతన అనుభవించారు.



**-అన్నీ తానైన సీతక్క.....**

కాగా మేడారం మహాజాతర మొదటి గట్టం నుండి తల్లులు వనంబాట పట్టేంత వరకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క అన్నీ తానై అధికారులను, పోలీసులను సమన్వయ పరుస్తూ భక్తులకు అసౌకర్యాలు కలగకుండా జాతరలోనే ఉండి చూసుకుంది. కాగా కొన్ని అసౌకర్యాలు, ట్రాఫిక్ జామ్ విషయంలో మంత్రి సీతక్క శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తానే స్వయగా అసౌకర్యానికి చింతిస్తున్నామని భక్తులకు క్షమాపణ కోరడం విశేషం.



**వచ్చే జాతరను ఘనంగా నిర్వహిస్తాం: సీతక్క**

రాభోయే రెండు సంవత్సరాలలో జరిగే జాతర లోపు ఒక ప్రణాళిక బద్ధంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కమిటీలు వేసి జాతర అభివృద్దికి తోడ్పడుతామని మంత్రి సీతక్క తెలిపారు. పోరుషానికి ప్రతీకలైన సమ్మక్క-సారలక్కల చరిత్రను భావితరాల వారికి అందించే దిశగా సుమారు 800 సంవత్సరాల క్రితం ప్రజలపక్షాన రాజులపై పోరాడిన చరిత్రను విషదీకరించిన విధంగా పుస్తకాల రూపంలో రచించే విధంగా ప్రణాళికను సిద్ధం చేస్తామని వారి చరిత్రను తెలుపడానికి మేడారంలో సమ్మక్క సారక్క స్మృతి వనాలను ఏర్పాటు చేస్తామని వారి చారిత్రాత్మకమైన గట్టాలను రాభోయే తరాలు ఆదర్శంగా తీసుకునే విధంగా ఆదివాసీ గిరిజన సాంప్రదాయాలు సైతం ఉట్టిపడే విధంగా ప్రణాళిక రచిస్తామని మంత్రి సీతక్క తెలపడం గమనర్హం.







# రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు నాయకులు

గార్ల, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కేసిఆర్ జన్మధినాన్ని పురష్కరించుకొని జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ గుండా వెంకటరెడ్డి, ఎంపిటిసిలు, మండల టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాళోత్ కవిత టిఆర్ఎస్ పార్టి జిల్లా అద్యక్షురాలిగా నూతనంగా ఎన్నికైన సందర్బంగా మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసిలు భట్టునాగరాజు, మన్నేపల్లి సుగుణాదేవి, పోచారంసర్పంచ్ భూక్య మోతిలాల్, ఏఎంసి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, మండల కోఆప్షన్ సభ్యులు ఖధీర్‌బాబా, పోచారం గ్రామకోఆప్షన్ సభ్యులు లింగాల ఉమేష్, మాజీ జడ్పిటిసి ఎద్దుమాధవి, జిల్లానాయకులు మోహన్‌రెడ్డి, ఇందుర్తి వెంకటరెడ్డి, ఎద్దులక్ష్మయ్య, సంజురెడ్డి శ్రీనివాస్‌రావు, కిషన్, బుడిగ మురళి, చాంద్‌మల్, ప్రసాద్, హరీష్‌యువసేన జిల్లా కోఆర్డినేటర్ షేక్ యాకూబ్‌పాష, కెకెయూత్ నియోజకవర్గ అద్యక్షులు భూక్య అశోక్, బాదావత్‌రవి, వీరేందర్, కట్టాశ్రీనివాస్, మల్లిబాబు, సంజీవరెడ్డి, లచ్చు, పాలేరు వెంకన్న, తదితరులున్నారు.

# బెల్టు షాపుల నివారణ కమిటిల ఏర్పాటు

చండూరు,24ఫిబ్రవరి,ప్రభాతవార్త:
మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశానుసారం శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చొప్పరివారిగూడెం, గుండ్రపల్లి, చామలపల్లి గ్రామాలలో బెల్టు షాపుల నివారణ కమిటిలను ఏర్పాటు చేశారు. చొప్పరివారి గూడెం గ్రామశాఖ అధ్యక్షులు చొప్పరి రాజు,కలకొండ వెంటయ్య, గుండ్రపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు భూతరాజు ఆంజనేయులు ఆధ్వర్యంలో పదిమంది మహిళలు,పదిమంది పురుషులతో బెల్టు షాపుల నివారణ కమిటిల ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బెల్టు షాపులవల్ల జరిగే అనర్థాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు షుజాఉద్దిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొరిమి ఓంకారం,అబ్బనబోయిన లింగయ్య, సాపిడి రాములు, పోలు వెంకట్‌రెడ్డి, ఇరిగి రాజు, రామేశ్వర్‌రావు, మణిపాల్‌రెడ్డి,కాటం శ్రీను,తీగల సుభాష్,జాల వెంకన్న,



మహేష్,శ్యామ్‌సుందర్‌రెడ్డి, పద్మారెడ్డి, యాదయ్య,గ్రామాల ప్రజలు, తదితంరులు పాల్గొన్నారు.

# రెడ్డిసత్రం అధ్యక్షునిగా సాముల వెంకటేశ్వరరెడ్డి

మఠంపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినర్సింహస్వామి ఆలయం ఆవరణలో నిర్వహించబడుతున్న రెడ్డి సత్రం జనరల్ బాడీ సమావేశం శనివారం జరిగింది. ఈ స మావేశంలో అధ్యక్షునిగా సాముల వెంకటేశ ్వరరెడ్డి, జనరల్ సెక్రటరీగా చిట్టెంరెడ్డి నాగిరెడ్డి, కోశాధికారిగా వెంకటరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర ్భంగా వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ స త్ర అభివృద్ధికి తన వంతు



కృషి చేస్తానని అందరి సహకారంతో సత్రంను అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ అధ్యక్షుడు శివారెడ్డి, కోటిరెడ్డి, త్రిపురం అంజన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెంకటరెడ్డి, శేషరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రతి మొక్కనూ సంరక్షించాలి

## ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు

పెన్‌పహాడ్,24ఫిబ్రవరి,ప్రభాతవార్త:
గ్రామ పంచాయతీ ఆవాస గ్రామాలలో వన నర్సరీలలో పెంచుతున్న ప్రతి మొక్కనే సంరక్షించి అభివృద్ధి చేయాలని ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని గూడెపుకుంట తండా,జల్మల కుంట తండా, న్యూ బంజారా హిల్స్,దూపహాడ్ గ్రామాలలోని వన నర్సరీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ ద్వారా నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించి అభివృద్ధి చేయాలన్నారు. పెరుగుదల లేని మొక్కల,చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని,అందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సిబ్బందికి సూచించారు.వన నర్సరీలవద్ద అందుబాటులో లేని కార్యదర్శులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో నరేష్,పంచాయతీ కార్యదర్శులు విజయ్,భరత్, రమేష్, శ్రవణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరిపాల దినోత్సవం

త్రిపురారం,24ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థులే ఉపాద్యాయులుగా, ప్రజా ప్రతినిధులుగా వారు చూపిన చక్కని ప్రతిభ పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా మాట్లాడిన పాఠశాల ప్రధానోపాద్యాయులు కందిమళ్ల దామోదర్ స్వపరిపాల దినోత్సవం ద్వారా విద్యార్థులు ఉపాద్యాయుల బాధ్యతలు తెలుసుకోవడంతోపాటు,ఉపాద్యాయు వృత్తిపట్ల తమ గౌరవభావాన్ని పెంపొందించుకునేలా చేసిందనానరు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయవచ్చున్నారు. అనంతరం విద్య అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకట్‌రెడ్డి,ఉపాద్యాయిని ,ఉపాద్యాయులు వెంకట్, నరేష్,అహ్మద్, పరమేష్,సైదయ్య, ఇంద్రారెడ్డి,అనంత లక్ష్మి,శ్వేత, రాజేశ్వరి ,క్రాంతి, కళ్యాణి,రేణుక,తదితరులు ఉన్నారు.

## నేరాలు-దారుణాలు

# భార్యను హతమార్చిన భర్త

గూడూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



తాగుడుకు బానిసైన ఓ భర్త మద్యం కోసం తనకు డబ్బులు అడిగినందుకు ఇవ్వలేదన్న కోపంతో కట్టుకున్న భార్యనే కడతేర్చిన దారుణ సంఘటన మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలో శనివారం జరిగింది. స్థానిక పోలీసులు, గ్రామస్తులు తెలిపిన ప్రకారం సంఘటన వివరాలిలా ఉన్నాయి. అప్పరాజుపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయకూలీ పిట్టల కట్టమల్లు తాగుడుకు బానిసై భార్య వెంకటమ్మ (58)ను తరచు వేధింపులకు గురిచేసేవాడు. ఈ క్రమంలో ఈనెల 23 (శుక్రవారం) రాత్రి మద్యం కొరకు డబ్బులివ్వాలంటూ గొడవ పడ్డాడు. అడిగిన డబ్బులు ఇవ్వకపోవడంతో కట్టమల్లు తన భార్య వెంకటమ్మను ఉరి పెట్టి చంపి పారిపోయాడని పోలీసులు తెలిపారు. ఇటీవల మేకలు అమ్మిన డబ్బులు గ్రామంలో ఒకరివద్ద ఉండగా వాటిని కూడా అడుక్కొని బయటపడినట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా మృతురాలి కుమారుడు వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ సిహెచ్ నగేష్ తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

దేవరుప్పుల, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :
దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామానికిచెందిన గొరోజు నర్సింహాచారి కుమారుడు శ్రీకాంత్-కావ్య నూతన వధూవరులను మండలపార్టీ సీనియర్ నాయకులు తోటకూరి పాండు, కృష్ణ, సురంజన్‌రెడ్డి, పెద్దమడూరు గ్రామపార్టీ అధ్యక్షుడు పురుషోత్తంచారి, బురాన్, గోవర్ధన్, కృష్ణ తదితరులు ఆశీర్వదించారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి..

## -పొలంకు నీరు పడుతుండగా ఘటన

కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని దామరకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. రోజు మాదిరిగానే పొలం పనులకు వెల్లిన సంతోషం బాపు(64) ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు.

# అక్రమంగా నిలువ ఉంచిన పీడీఎఫ్ బియ్యం పట్టివేత



వలిగొండ,ఫిబ్రవరి24, ప్రభాతవార్త:
ప్రభుత్వం పేదలకు ఆహార భద్రత కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న పీడీఎఫ్ బియ్యం నిల్వ ఉంచగా మండలంలోని నాగారం గ్రామ శివారులోని ధనలక్ష్మి రైస్ మిల్‌పై శుక్రవారం రాత్రి భువనగిరి ఎస్ఓటీ పోలీసులు దాడి నిర్వహించి సుమారు 10 కింటాల బియ్యాన్ని పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించగా ఎస్ఐ డి.మహేందర్ లాల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మహదేవపూర్‌లో కోర్టులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

**-హైకోర్టు జడ్జీకి**

**విన్నవించిన ఎంపిపి రాణిబాయి**

కాళేశ్వరం(మహదేవ్‌పూర్), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మారుమూల అటవీ ఆదివాసీ ప్రాంతమైన పాత తాలుక కేంద్రమైన మహదేవపూర్‌లో సబ్‌కోర్టు, మున్సిఫ్ కోర్టు ఏర్పాటు చేయాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఎన్ రాజేశ్వరరావుకు మహదేవపూర్ ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం మహదేవపూర్ పాత ఎంపిడిఓ కార్యాలయంలో కోర్టు ఏర్పాటు కోసం హైకోర్టు న్యాయమూర్తి పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి రాజేశ్వరరావును ఎంపిపి దసిలిపట్టు శాలువాతో సన్మానించారు. స్వాతంత్ర్యానికి పూర్వం నిజాం సర్కారు



మహదేవపూర్‌లో కోర్టు, పోలీస్‌స్టేషన్, నీటిపారుదల శాఖ కార్యాలయం, పట్టు పరిశ్రమ కార్యాలయం ఏర్పాటు చేసిందని, మహదేవపూర్ పంచాయతీ సమితి నుంచి కాటారం, మహాముత్తారం, మల్హర్‌రావు, పలిమెల మండలాలు విడిపోయాయని, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దుల్లోని ఆదివాసీ, గిరిజనులకు న్యాయసేవలు అందించేందుకు మహదేవపూర్‌లో కోర్టులు ఏర్పాటు చేయాలని ఎంపిపి రాణిబాయి-రామారావు విజ్ఞప్తి చేశారు. సబ్‌కోర్టు, మున్సిఫ్ కోర్టు ఏర్పాటు కోసం అవసరమైన భవనాలను ఏర్పాటు చేస్తామని హైకోర్టు న్యాయమూర్తికి విజ్ఞప్తి చేశారు. కోర్టు ఏర్పాటు కోసం పాత ఎంపిడిఓ కార్యాలయంతో పాటు మాడా కార్యాలయం, కలెక్టర్ క్యాంపు కార్యాలయం న్యాయశాఖకు కేటాయిస్తామని ఎంపిపి హైకోర్టుకు న్యాయమూర్తికి విన్నవించారు. కార్యక్రమంలో భూపాలపల్లి, ములుగు జిల్లా జడ్జీలు, జూనియర్ జడ్జీలు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, సీఐ రాజేశ్వరరావు, ఎస్సై కె.ప్రసాద్, ఇంచార్జ్ తాసీల్దార్, ఐకేపీ ఏపిఎం తదితరులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాలలో నర్సరీ పనులను పూర్తి చేయాలి

**-మొక్కలకు ప్రతి రోజు రెండు పూటల నీరందించాలి**

**-కూలీలు కొలతల ప్రకారం పనులు పూర్తి చేయాలి**

**-కాటారం యంపిడిఓ అడ్డూరి బాబు**

కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మండలంలోని నర్సరీ మల్టీ లేయర్ ప్లాంటేషన్ చిన్న ఊటకుంట పనులను కాటారం యంపిడిఓ అడ్డూరి బాబు శనివారం పరిశీలించారు. మండలంలోని ధన్వాడ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించి షెడ్‌నెట్ ఏర్పాటు చేయాలని కట్టింగ్ ప్లాంట్ గన్నేరు, గులాబి, మందార, పండ్ల మొక్కలు, టేకు మొదలగునవి త్వరగా పెట్టించాలని తెలిపారు. అలాగే అన్ని గ్రామాలలో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. మల్టీ లేయర్ అవెన్యూ ప్లాంటేషన్‌ను సందర్శించి గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా మొక్కలకు ప్రతి రోజు నీరు అందించి పంచాయతీ రాజ్ యాక్ట్ ప్రకారం 85శాతం బ్రతికి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్న ఊటకుంట పనులను సందర్శించి కూలీలతో మాట్లాడారు. కొలతల ప్రకారం పనులు పూర్తి చేస్తే, రోజుకు రూ.272వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో వారివెంట ఏపిఓ నేరడ వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఈర్నాల ఉమాదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మయ్య, వనసేవక్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు శంకర్‌పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి

**-ఉత్తర తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్**

కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



జర్నలిస్టు శంకర్‌పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని ఉత్తర తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ శనివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. జర్నలిస్టు శంకర్‌పై దుండగులు చేసిన పైశాచిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం జర్నలిస్టుపై దాడి చేసిన దుండగులను గుర్తించి అరెస్ట్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అనునిత్యం ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యల్ని పరిష్కరించడానికి తమ కలంతో గలాన్నీ వినిపిస్తుంటే వారిపై దాడులు చేయడం సమంజసం కాదని, పనికి మాలిన చర్య అని దుయ్యబట్టారు. ఇలాగే జర్నలిస్టులపై దాడులు కొనసాగితే ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందని కిరణ్ పేర్కొన్నారు.

## గొప్ప మనసున్న అభిమాన నాయకుడు శ్రీనుబాబు

**-కాటారంలో ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు**

**-51కిలోల కేక్ కట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



కాటారం సబ్ డివిజన్ మండలాలైన కాటారం, మహాము త్తారం, మల్హర్ రావు, మహదేవపూర్, పలిమెల మండలాల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున శనివారం ఘనంగా జరుపుకున్నారు. కాటారం మండలకేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 51కిలోల కేక్ కటింగ్ చేసి బాణసంచా కాల్చి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..గొప్ప మనసున్న అభిమాన నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు అని అన్నారు. ప్రతి కార్యకర్తను సోధరభావంతో భావించి ఏ కష్టం వచ్చిన నేనున్నానంటూ వెనుకుండి శ్రీనుబాబు ప్రోత్సహిస్తాడని తెలిపారు. దివంగత నేత, ఉమ్మడి రాష్ట్ర మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు ఆశయ సాధన కోసం శ్రీధర్‌బాబు రాజకీయ ఆరంగ్రేటం చేశారని, అదేవిధంగా వారి ఆశయ సాధనకోసం అన్నకు వెన్నంటే ఉంటూ అనునిత్యం ప్రజలకు శ్రీనుబాబు అందుబాటులో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటారని అన్నారు. శ్రీనుబాబు ఆయురా రోగ్యాలతో, కుటుంబ సమేతంగా ఆనందంగా జీవించాలని భగవంతున్ని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ప్రకటిం చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సెల్ విభాగాల నాయకులు, కార్యకర్తలు, దుద్దిళ్ల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పలిమెలలో ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

కాటారం(పలిమెల), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను శనివారం పలిమెల మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పిల్లలకు స్వీట్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దందేర రాజేందర్ మాట్లాడారు. దివంగత నేత, ఆజాతశత్రువు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు అకాల మరణం పొందిన తర్వాత శ్రీపాదరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని శ్రీధర్‌బాబు రాజకీయాలలోకి ఆరంగ్రేటం చేశారని అన్నారు. తండ్రి ఆశయ సాధనలో అన్నకు వెన్నంటే ఉంటూ అనునిత్యం ప్రజలకు అందేబాటులో శ్రీనుబాబు ఉండి ప్రజా సమస్యల్ని పరిష్కరించడంలో ముందుంటారన్నారు. కార్యక్రమంలో గుండెబోయిన వెంకటస్వామి, సారయ్య, తోలం శ్రీనివాస్, దాసరి రాజు, మోతే ఉమేష్ యాదవ్, లంగారి ధనరాజు, జనగాం ప్రభాకర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## స్వామివారి సన్నిధిలో హైకోర్టు జడ్జీ

కాళేశ్వరం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారిని శనివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జీ నామవరపు రాజేశ్వరరావు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వారికి సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, వేదపండితులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారికి అభిషేకం, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రములతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారివెంట జిల్లా కోర్టు జడ్జీలు, కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ రాజేశ్వరరావు, కాళేశ్వరం ఎస్సై భవాని సేన్‌లు ఉన్నారు.

## మహదేవపూర్‌లో ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

కాళేశ్వరం(మహదేపూర్), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలకేంద్రంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కట్కం అశోక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. అనంతరం మహదేవపూర్ సామాజిక వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు, ఎంపిటీసీ మంచినీళ్ల దుర్గయ్య, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల తిరుపతయ్య, సీనియర్ నాయకులు గుడాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ విలాస్‌రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, దుద్దిళ్ల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించిన గ్రామీణాభివృద్ధి అధికారి

కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



కాటారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని శనివారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నరేష్ సందర్శిం చారు. ఈసందర్భంగా గ్రామీణ అభివృద్ధి అధికారిని ఎంపిడిఓ అడ్డూరి బాబు, ఏపిఓ నేరడ వెంకన్న, మండల పరిషత్, ఉపాధి హామీ స్బింది శాలువాతో వారిని ఘనంగా సన్మానించారు.

# వినాశకర విధానాలతో ప్రజాస్వామ్య పతనం

## -ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

ప్రభాతవార్త- బాలసముద్రం:




వినాశకర విధానాలతో దేశీయ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ఉత్పత్తిలో కీలకమైన రైతులపై ఉక్కు పాదాన్ని మోపుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజల్లో చైతన్యం తేవడానికి ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య) వరంగల్ నగర కమిటీ సమావేశం ఐతం నాగేష్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ స్వదేశీ నినాదం పేరుతో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడి ప్రభుత్వం ఆచరణలో విదేశీ కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలతో దేశ సంపదను లూటి చేస్తున్నారని ఈ క్రమంలో రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి ప్రశ్నించి పోరాడే హక్కులు లేకుండా నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నదని చారిత్రాత్మక రైతు ఉద్యమానికి ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా పోరాడే రైతులపై కాల్పులను జరిపి రైతు హత్యలకు పాల్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసే విధంగా మత రాజ్యాంగం మార్చేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో దేశప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజాసమస్యల పరిష్కారంకై రాజకీయాలక తీతంగా ఉద్యమాలను నెలకొల్పాలని పిలుపునిచ్చారు.

**నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి....**

వనంగల్ మహానగర అభివృద్ధి ప్రత్యేక నిధులు కేటాయించి వెనుకబడిన వాడలను డెవలప్ చేయాలని గత ప్రభుత్వంలో మాదిరిగా మాటలకే పరిమితం కాకుండా ప్రత్యేక కేంద్రీకరణతో నగర ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎంసిపిఐ(యు) నగర కార్యదర్శి సుంచ జగదీశ్వర్ డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, వరంగల్ నగర నాయకులు అప్పనపురి నర్సయ్య, రాయినేని ఐలయ్య, జటబోయిన నర్సయ్య, నలివెల రవి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా అమ్మ శ్రీను

పర్వతగిరి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని చెరువుకొమ్ముతండా గ్రామానికి చెందిన దరావత్ అమ్మ శ్రీను(శ్రీనివాస్) బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియామకం అయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జె.కళ్యాణ్నాయక్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. అమ్మ శ్రీను ఇంతకు ముందు ఏబీవీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా, నిరుద్యోగ జేఏసీ సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా ధరావత్ అమ్మ శ్రీను మాట్లాడుతూ బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమించడానికి కృషి చేసిన బిజెపి నాయకులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా రాష్ట్ర స్థాయి బిజెపి ఎస్టీ మోర్చా కార్యదర్శిగా అమ్మశ్రీను నియామకం కావడం తో చెరువుకొమ్ముతండా గ్రామస్తులు, యువకులు హర్షం వ్యక్తం చేశారు.

## జనం విడిసి వనంలోకి పయనమైన అమ్మవార్లు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో గత మూడు రోజుల నుండి అంగరంగ వైభవంగా సమ్మక్క సారలమ్మ జాతర దామెర గ్రామంలో జాతర తిలకించడానికి వివిధ రాజకీయ పార్టీ నాయకులు మంత్రి పున్నం ప్రభాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌తో పాటు మండల ఎంపీపీ మేకల స్వప్న, మాజీ ఎంపీపీ తంగడ శాలిని, మహేందర్ పోలీస్ బందోబస్తులల మధ్య సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా నడవగా శనివారం అమ్మవారు జనం విడిచి వనంలోకి వెళ్లారు. సిలుకలగుట్ట ప్రాంతంలో డప్పు చప్పుల్లతో పూజారుల మధ్య అమ్మవార్లను వనంలోకి తీసుకు వెళ్లారు. దామెరలో చైర్మన్ రామ్‌సింగ్, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ బిక్షపతి, గ్రామ సెక్రెటరీ మిల్కురి గణపతి, డైరెక్టర్లు, పోలీస్ యంత్రాంగ వారి సహాయ సహకారులతో సమ్మక్క సారలమ్మ జాతర విజయవంతం అయినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు భక్తులు తెలిపారు.

## ఫుట్ పాత్‌పై వాహనాల పార్కింగ్

**-ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు**

**-పట్టించుకోని అధికారులు**

ప్రభాతవార్త-పరకాల:



పరకాల పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన ఫుట్ పాత్ పైనే ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలను ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రధాన రహదారి కావడంతో గంటల వ్యవధిలో వందల వాహనాలు రాకపోకలు సాగించే పక్కనే ద్విచక్ర వాహనాలను నిలిపి ఉంచడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా జయా థియేటర్ రోడ్డులో చిరు వ్యాపారులు చిన్న చిన్న దుకాణాలు ఏర్పాట్లు చేసుకుని వ్యాపారాలు సాగిస్తుండటం,మరోవైపు ద్విచక్ర వాహనదారులు ఫుట్ పాత్ ఏరియాలో వాహనాలు నిలిపి ఉంచుతుండటంతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అధికారులు,పోలీసులు ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫుట్ పాత్ స్థలాల్లో వాహనాలు నిలపకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## లాస్య నందిత మరణం బిఆర్ఎస్‌కు తీరని లోటు

పరకాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



రాజకీయాలల్లో ఎంతో భవిష్యత్తు గత కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను అన్నారు.శుక్రవారం తెల్లవారుజామున ఓఆర్ఆర్‌పై ఆమె ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టగా ఈ ప్రమాదంలో లాస్య నందిత తీవ్ర గాయపడి మరణించిన విషయం తెలుసుకున్న శ్రీను దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాస్య నందిత తండ్రి సాయన్న కూడా కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా సుదీర్ఘకాలం పని చేశారని,ఆయన గత సంవత్సరం అనారోగ్యంతో మరణించగా బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ లస్యకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారని,ప్రజా ఆశీర్వాదంతో భారీ మెజారటీ సాధించి గెలిచారని తెలిపారు.ఇంతలోనే ప్రమాదానికి గురి కావడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు.ప్రమాదవశాత్తు మరణించిన లాస్య నందిత ఆత్మకు శాంతి చేకూరాలని,ఆమె కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకుంటున్నానని అన్నారు.

## శత సంవత్సర వేడుకల సందర్భంగా ర్యాలీ

పరకాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:




పరకాల పట్టణంలో సిఎస్ఐ సంస్థను స్థాపించి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా శత సంవత్సరాల వేడుకలు ఘనంగా నిర్వహించారు.శనివారం అంబేద్కర్ సెంటర్ నుండి బస్టాండ్ ఏరియా రాజధాని కూడలి నుండి సంఘం సభ్యులు భారీగా ర్యాలీతో పరకాల సిఎస్ఐ సెంట్ పౌల్స్ చర్చి వరకు నిర్వహించారు.కరీంనగర్ అధ్యక్ష మండలం రెవ,రూబెన్ మార్క్ బిషప్ పాల్గొని డిజె సౌండ్ సిస్టం పాటలతో డ్యాన్సులు వేస్తూ సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నుండి నడిపిస్తున్న సంస్థను స్థాపించిన కాలం నుండి నేటి వరకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఘనత సిఎస్ఐ సంస్థ చేపట్టిందని రేవ కె.రూబేన్ మార్క్ పేర్కొన్నారు.ర్యాలీలో సంఘం పెద్దలు, వివిధ గ్రామాల పాస్టర్లు, స్త్రీల మైత్రి, యూత్, చిన్న పిల్లలు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏర్రగొల్ల శ్రీనివాస్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలంలోని కేశపూర్ గ్రామానికి చెందిన ఎర్రగోల్ల శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి ఈరోజు రాష్ట్ర భారతీయ జనతా పార్టీలో క్రియ శీల సభ్యులుగా ఉండ్డి సెక్రెటరీ స్థానన్ని దక్కించుకున్నారు అని రాష్ట్ర అధ్యక్షులు గడ్డమల్ల ఆనంద్ గౌడ్ ఈ సందర్భంగా శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎర్రగోల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీలో అరుదైన గౌరవం దక్కడం ఆనందనీయమని, బీజేపీ పార్టీకి ఇంకా బాధ్యత పెరిగిందని, బీజేపీ పార్టీలో ఎంత ఎదిగిన ఒదగాలని పార్టీ పెద్దలతో నేర్చుకున్నానని, మండలంలోనే కాకుండా రాష్ట్రంలో బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానని ఈ సందర్భంగా అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ తప్పక గెలుస్తారని, కేంద్రంలో మళ్లి బీజేపీ పార్టీ అధికారంలో ఉంటుందని ఆయన అన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం వితరణ

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండలంలోని కోతుల నడుమ గ్రామంలో ఇటీవల మరణించిన ఎర్రోళ్ల మొండయ్య కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పాఈర్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ పరామర్శించి, 50 కేజీల బియ్యం పంపిణీ చేసి తన సానుభూతిని, కుటుంబానికి సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మండలంలో ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రత్నాకర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ఎర్రోళ్ల చైతన్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాక రమేష్, అంబాల స్వామి, శ్రావణ్ రెడ్డి, మాట్ల రాజు, పల్లె వేణి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి సైన్స్ టాలెంట్ పోటీలు

### ఉత్తమ ప్రతిభ కనబరిచిన వరంగల్ జిల్లా విద్యార్థులు

కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త) :

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫిజిక్స్, బయాలజీ టీచర్ల ఫోరం వరంగల్ జిల్లా శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ కృష్ణా కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో జరిగింది. శనివారం ఈ పోటీలు రాష్ట్రస్థాయిలో 33జిల్లాలో టాలెంట్ టెస్టులు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జిల్లాలో ఉత్తమ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో పాల్గొన్నారు. పూర్తిగా ఆన్‌లైన్ పద్ధతిలో స్మార్ట్‌ఫోన్ల ద్వారా జరిగిన ఈ ప్రతిభా పరీక్షను తెలంగాణ రాష్ట్ర ఫిజిక్స్, బయాలజీ టీచర్స్ ఫోరమ్స్ వారు ఏకకాలంలో అన్ని జిల్లాల్లో నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలో 8వ తరగతి విభాగంలో ఖానాపూర్ మండలం అశోక్‌నగర్ జడ్పీ పాఠశాల విద్యార్థి బి.గౌతం, 9వ తరగతి విభాగంలో కృష్ణకాలనీ ప్రభుత్వ పాఠశాలకు చెందిన బి.విష్ణువర్ధన్‌సింగ్, సిరిచందన (టీఎస్‌ఆర్‌ఎస్ నెక్కొండ), వంచనగిరి తెజశ్రీ మోడల్‌స్కూల్ పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కృష్ణకాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంప అశోక్‌కుమార్, సైన్స్ ఫోరమ్స్ బాధ్యులు, కందుకూరి సందీప్‌కుమార్, చల్ల కృష్ణారెడ్డి, ఇనుగాల కవిత, గోగుల దయాకర్‌రెడ్డి, వోడపల్లి మమత తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రసాయన శాస్త్ర విభాగంలో ముఖిద్‌కు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త) :

రసాయన శాస్త్ర విభాగంలో "న్యూ క్యాటలైటిక్ సిస్టమ్ ఫర్ సమ్ సెలెక్టివ్ సీ-సి అండర్ సీ-హెటిరో ఆటమ్ బాండ్ ఫార్మేషన్స్ ఇన్ కెమికల్ సింథసిస్" అనే పరిశోధన అంశంపై ప్రొ.నరసింహాస్వామి ఆధ్వర్యంలో పరిశోధన విద్యార్థిగా యుఎస్‌లోని టెక్సాస్ డల్లాస్, సాదీలోని కింగ్ సౌద్ యూనివర్సిటీల సహకారంతో పత్రికలు, పెటెంట్ ప్రచురించి సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి చైతన్య డీమ్‌డ్ టు బి యూనివర్సిటీ కులపతి డా.సి.హెచ్.వి పురుషోత్తంరెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ డాక్టర్ సాత్వికరెడ్డిలు మహమ్మద్ ముఖిద్‌కు డాక్టర్ పట్టా అందచేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చాన్సలర్ ఆచార్య జి.దామోదర్, రిజిస్ట్రార్ ఆచార్య రవీందర్, ఆచార్య కవిత, రీసెర్చ్ డీన్ ఆచార్య క్రిస్టోఫర్, సైన్స్ డీన్ ఆచార్య సుందర్‌రామ్, కంట్రోలర్ జగదీష్ కుమార్, రిలేషన్ ఆఫీసర్ రాంబాబు, రీసెర్చ్ స్కాలర్స్ బంధుమిత్రులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త) :

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, స్పెషల్ ఆఫీసర్ బి.ఆనంద్‌కుమార్ తెలిపారు. నిరుద్యోగ యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను అందుకోవాలని పిలుపునిచ్చారు. డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ సెమినార్ హాల్‌లో గణితశాస్త్ర విభాగ సహా ఆచార్యులు డాక్టర్ ఎల్‌పి.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు అవకాశాలు అనే అంశంపైన ఏర్పాటు చేసిన అవగాహన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చేటటువంటి వివిధ రకాలైన పథకాల గురించి అవగాహన పెంచుకోవాలని, ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించినటువంటి వివిధ రకాలైన స్కీమ్స్ గురించి వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వివాళమైన ప్రపంచంలో నైపుణ్యాలే ప్రధాన భూమిక వహిస్తాయని, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా స్కిల్స్ పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రొ.ఎం.తిరుమలదేవి, డాక్టర్ సోమయ్య, డా.భార్గవిశర్మ, డా.మంద వీరస్వామి, డాక్టర్ పాలమాకుల కొమురయ్య, మబ్బు సత్యనారాయణ, డా.ఆకులపెల్లి మధు, మట్టడకుఆర్, అంబాల కిరణ్, ప్రశాంత్, కిరణ్, స్రవంతి, శ్యామల, శ్రావణి, మాధవి, సంధ్య, రాకేష్, సునీత, మధు తదితరులు పాల్గొన్నారు.




# మార్చి 28న కేయూ అకాడమిక్ సెనెట్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త) :

కేయూ 39వ అకాడమిక్ సెనెట్ సమావేశం మార్చి 28వ తేదీ (గురువారం) ఉదయం 11గంటలకు విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అకాడమిక్ సెనెట్ మెంబర్లకు వివిధ క్యాంపస్ కళాశాలల ప్రిన్సిపాల్‌లకు, సంబంధిత అధికారులకు సమాచారం ఇస్తు ఉత్తర్వులు జారీచేశారు. ఈ సమావేశంలో 2022-23కు వార్షిక ఖాతాలు, 2023-24సవరించిన వార్షిక అంచనాలు, 2024-25వార్షిక బడ్జెట్ అంచనాలు ఆమోదం, 2023-24స్టాండింగ్ కమిటీ యొక్క వివిధ సమావేశాల మినిట్స్‌ను అకాడమిక్ సెనెట్ సమావేశంలో ఆమోదం, 2022-23వార్షిక నివేదికల ఆమోదం, ఇతర అంశాలు ఎజెండాలో చర్చిస్తారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# అంతర్జాతీయ సదస్సుకు ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త) :

యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఫిజిక్స్ విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ జితేందర్, డాక్టర్ ప్రవీణ్‌లు ఈనెల 25నుంచి 28తేదీ వరకు మహా రాష్ట్రలోని పూణే ప్రాంతంలో ఇంట ర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ పౌడర్ మీటర్లజీ, పెర్కులేట్ మెటీరి యల్స్ -2024) సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సుకు కళాశాల ఫిజిక్స్ విభాగం ఇద్దరు అధ్యాపకులు పాల్గొంటున్నట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. అంతర్జాతీయ సదస్సులో పాల్గొం టున్న ఇద్దరు అధ్యాపకులను కళాశాల అధ్యాపకులు, తదితరులు అభినందించారు.



# ములుగు వార్త

## మిషన్ భగీరథ కార్మికులు అధైర్య పడొద్దు

### నల్గొండ సంఘటన బాధాకరం

### టిఆర్ఎస్‌కెవి యూనియన్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ

ఏటూర్‌నాగారం, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త):

మిషన్ భగీరథలో పని చేస్తున్న కార్మికులు ఎవరూ అధైర్య పడొద్దని నల్గొండ జిల్లాలో నవీన్ అనే కార్మికుడు నాలుగు నెలలుగా జీతాలు రాక తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని టిఆర్ఎస్‌కెవి యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు కాళ్ల రామకృష్ణ అన్నారు. శనివారం మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్ద జరిగిన కార్యక్రమంలో నవీన్ ఆత్మకు శాంతి చేకూరాలని తోటి కార్మికులు రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కార్మికులు ఎవరూ అధైర్య పడవద్దని, సంఘటితంగా పోరాడి లక్ష్యాన్నిసాధించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, లక్ష్మణ్, కమల్, శివ కళ్యాణ్, సంతోష్, రాకేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లుల సన్నిధిలో సేవలందిస్తున్న డైరెక్టర్లు

ములుగు, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :

మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్లు సేవలందిస్తున్నారు. మేడారం జాతర సందర్భంగా మంత్రి సీతక్క ఆ ధ్వర్యంలో ట్రస్టుబోర్డు చైర్మన్‌గా అరెం లచ్చు పటేల్ ను నియమించగా డైరెక్టర్లుగా వెంకటాపూర్ గ్రామానికి చెందిన మిల్కూరి ఐలయ్య, శ్రీనివాస్ రెడ్డి తో పాటు మరో 11 మందిని నియమించారు. జాతర ప్రారంభం నుండి ట్రస్టుబోర్డు డైరెక్టర్లు తల్లుల సన్నిధిలో భక్తులకు సేవలందిస్తున్నారు.



## మేడారంలో విధులు నిర్వహించిన టిఎన్జీవోస్ ఉద్యోగులు

ములుగు, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయినా మేడారం శ్రీ సమ్మక్క సారక్క జాతరలో ములుగు జిల్లా ఉద్యోగులు వేలాది మంది విధులు నిర్వహించారు. గత పదిహేను రోజుల నుండి మేడారంలో ఉంటూ భక్తులకు సేవలందించారు. గిరిజన కుంభమేళాగా పేరు గాంచిన మేడారం జాతర విజయవంతంగా జరిగేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశంతో జాతరలో విధులు నిర్వర్తించి తల్లుల సేవలో తరించారు.



## విష్ణు కుటుంబానికి బిఆర్ఎస్ అండగా ఉంటుంది

ములుగు, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :

ములుగు మండలం కాశిందేవి పేట గ్రామంలో చంద్రగిరి విష్ణు అనారోగ్యంతో చనిపోవడం జరి గింది. అతని కుటుంబానికి బి ఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు భూక్యా దేవ్‌సింగ్ ఆధ్వర్యంలో ఎంపీటీసీతో కలిసి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించి తమ ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు ఎనిడ్ల తిరుపతి, సుదర్శన్, చంద్రమౌళి, రాజయ్య, మురళి, స్వామి, కిషన్, గౌతం, సీనియర్ కార్యకర్తలు మాజీ ఉపసర్పంచ్ దేవేందర్, భాస్కర్, నరసయ్య, రఘునాథ్ రావు, అంకుస్, స్వామిరావు, సాంబశివరావు, పోరిక నర్సియా, నరేశ్, సదానందం, రవి, రాజు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# కమనీయం... రమణీయం...

**శ్రీ గోవిందరాజుల స్వామి కల్యాణం**
**- భారీగా తరలి వచ్చిన భక్తజన సందోహం**
**- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు**

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో ప్రహ్లాద పర్వతంపై వెలిసిన శ్రీ గోవింద రాజుల స్వామివారి కల్యాణాన్ని శనివారం



వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాగ శుద్ద పౌర్ణమి రోజున స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గుట్టపై నుంచి



స్వామివారి ఉత్సవ మూర్తులను మంగళ వాయిద్యాలతో కల్యాణ మండపంకు తీసుకు వచ్చి కల్యాణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆలయ కమిటీ శాశ్వత చైర్మన్ ఉప్పుగంటి గోవింద రావు దంపతులు సమర్పించారు. కల్యాణ వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హాజరై కల్యాణాన్ని తిలకించారు. కల్యాణ వేడుకలకు గ్రామస్తులే కాకుండా చుట్టూ పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. కల్యాణ వేడుకల్లో జడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి లక్ష్మీనరసింహ రావు, జడ్పిటిసి నాగం కుమార్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు పొన్నాల శ్రీనివాస రావు, తిప్పని శ్రీనివాస్, చింతపంటి రామస్వామి, మ్యాకల ఎల్లయ్య, ఎగోళం



శ్రీనివాస్, లింగంపల్లి కరుణాకర్, బొల్లివల్లి చిరంజీవి, మ్యాకల గణేష్, ముస్కు ముకుంద రెడ్డి, లింగారెడ్డి, దుమ్మ అంజయ్య, రమేష్ రావు, లోకబాపు రెడ్డి, మాదాసు వేణు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.



రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదినం సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బీంరాజ్ కనకరాజు ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు దూది శ్రీనివాస్ రెడ్డి, నాయకులు లింగంపల్లి అజయ్, సంతపూరి బాలు, మల్యాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి ఎంపిడిఓగా శశికళ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి ఎంపిడిఓగా వై. శశికళ శనివారం బాధ్యతలు చేపట్టారు. చందుర్తి ఎంపిడిఓగా పని చేసిన రవీందర్ జగిత్యాల జిల్లా ధర్మపురికి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో కోనరావుపేట ఎంపిడిఓ శశికళకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ పది రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేయగా, శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ది కోసం కృషి చేస్తానని అన్నారు. కార్యాలయ సిబ్బంది ఎంపిడిఓకు స్వాగతం పలికారు.

# మెజిషియన్స్ డే వేడుకల్లో పలువురికి సత్కారం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రపంచ ప్రఖ్యాత భారతీయ ఇంద్రజాలికులు, పద్మశ్రీ పిసి సర్కార్ జయంతిని పురస్కరించుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజిషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ సౌజన్యంతో జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కల్యాణ మండపంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన ఇంద్రజాలికుల దినోత్సవ వేడుకల సందర్భంగా పలువురికి ఘన సత్కారం చేశారు. ముందుగా పిసి సర్కారు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. హైదరాబాద్, కరీంనగర్, గోదావరిఖని, బెల్లంపల్లి, జగిత్యాల, వేములవాడ, రాయికల్,



పోతనకాలనీ, గంగాధర, వరంగల్, జనగామ నుంచి సుమారు 25 మంది మెజిషియన్స్ కార్యక్రమానికి హాజరు కాగా, కరీంనగర్‌కు చెందిన మత్రిపల్లి శ్రీజ, ముల్కల కాంతయ్యను ఇంద్రజాల ప్రజ్ఞా పురస్కార్‌తో సత్కరించి, మెజిషియన్లను సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కొట్టె సదానందం, ప్రచార కార్యదర్శి దేవసాని ధర్మయ్య, నిర్వాహకులు గద్దాల శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, యతిరాజ్, ఇంద్రజాలికులు మేజిక్ రాజా, బండి శంకర్, వంశీ, జక్కని రాజు, మేజిక్ హరి, నరేన్, దీకొండ సత్యం, అలాడిన్, కెఎన్‌చారి, నవ్యతేజ, రిషీంద్ర, ఆనంద్, జెకె ఎవాంజలిన్, అర్జున్, కత్తుల కిషన్ తదితరులున్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి, బుగ్గ రాజరాజేశ్వర తండా, దేవుని గుట్ట తండా గ్రామ పంచాయతీలో 13లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు చీటి లక్ష్మణ రావు, ఎంపిపి పిల్లి రేణుక కిషన్‌లు శనివారం భూమి పూజ చేశారు. అక్కపల్లి సిసి రోడ్డుకు 5లక్షలు, బుగ్గ రాజరాజేశ్వర తండా సిసి రోడ్డుకు 3లక్షలు, దేవునిగుట్ట తండా గ్రామ పంచాయతీ సిసి రోడ్డుకు 3లక్షల రూపాయలతో ఈ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, సింగల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య,



మైనారిటీ జిల్లా అధ్యక్షులు షేక్ గౌస్ భాయ్, సింగల్ విండో ఉపాధ్యక్షులు బుగ్గ కృష్ణమూర్తి శర్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుడిది రాజేందర్, గుండాడి రాంరెడ్డి, నేవూరి రవీందర్ రెడ్డి, కొండాపూర్ శ్రీనివాస్ రెడ్డి, బండారి బాల్ రెడ్డి, కొమిరిశెట్టి తిరుపతి, జి.మల్లేశం, బానోతు రాజు నాయక్, గుర్రపు రాములు, గంట బుచ్చ



గౌడ్, చెన్నిబాబు, నరసింహ రెడ్డి, మర్రిచెన్నారెడ్డి, రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు రాజు నాయక్, మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు నవీన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్ర నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు శివ, ఉపాధ్యక్షులు రాంసింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ నాయుడు, మాలో దినేష్, లక్ష్మణ్, బూక్య శ్రీను, తార్య నాయక్, సోషల్ మీడియా రాజ్‌కుమార్ తదితరులున్నారు.

## సైబర్ క్రైమ్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జె.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్స్, ప్రయాణికులకు సైబర్ క్రైమ్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బును దోచుకోవడానికి వివిధ రకాల మార్గాలను ఎంచుకొని, మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడి ఎవరైనా తమ అకౌంట్ నుంచి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్పందించి 1930 నెంబర్‌కు ఫోన్ చేసి, వివరాలను అందజేయగలిగితే సైబర్ నేరగాళ్ల ఖాతాల నుంచి ఆ డబ్బును రికవరీ చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అట్టెం శంకర్, కానిస్టేబుల్స్ ఓ.శ్రీనివాస్, నిమ్మతి శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులున్నారు.

## పోటీ పరీక్షల శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఎస్సీ స్టడీ సర్కిల్ నందు గ్రూప్ 1, ఇతర పోటీ పరీక్షల శిక్షణ కోసం ఆసక్తి గల ఎస్సీ అభ్యర్థులు మార్చి 6లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ది అధికారి ఎం.నాగలేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ఆసక్తి కలిగిన అభ్యర్థులందరూ కులం సర్టిఫికేట్, ఒక సంవత్సరం నిడినటువంటి ఆదాయం సర్టిఫికేట్, డిగ్రీ సర్టిఫికేట్, వయస్సును తెలిపే పదో తరగతి సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజ్ ఫోటో గ్రాఫ , అంగవైకల్యం సర్టిఫికేట్ (వర్తించే వారికి మాత్రమే)లను సిద్ధం చేసుకొని, స్టడీ సర్కిల్ వెబ్‌సైట్‌లో మార్చి 6లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.




# వెళ్లొస్తాం తల్లి.... మళ్ళీ వస్తాం

# వెళ్లొస్తాం తల్లి.... మళ్ళీ వస్తాం



భక్తి పారవశ్యంలో యువతి




# భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలి

**- మంత్రిని కలిసి వినతిపత్రం**

**అందచేసిన ఎమ్మెల్యే**

*పాలకుర్తి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :*

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిని కోరుతూ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని శనివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలో చెన్నూరు రిజర్వాయర్ భూములు కోల్పోయిన



బాధిత రైతులకు, అదేవిధంగా పాలకుర్తి రిజర్వాయర్ బొమ్మెర గ్రామంలో భూములు కోల్పోయిన బాధిత రైతులకు వెంటనే నష్టపరిహారం అందేలా చూడాలన్నారు. అలాగే పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఎస్ఆర్ఎస్‌పీ కెనాల్ ద్వారా రైతులకు సాగునీరు అందేలా చూడాలని రెవెన్యూ గృహనిర్మాణ సమాచార, పౌరసంబంధాల శాఖ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి బాధిత రైతులను ఆదుకుంటామని, నష్టపరిహారం అందేలా చూస్తానని, అలాగే నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

## జనగామ జిల్లా కలెక్టర్‌గా విధుల్లో చేరిన రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :*



జనగామ జిల్లా కలెక్టర్‌గా రిజ్వాన్ భాషా షేక్ శనివారం విధులలో చేరారు. అంతకు ముందుగా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేశ్‌కుమార్‌లు నూతన జిల్లా కలెక్టర్‌గా నియమితులైన రిజ్వాన్‌భాషాకు స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్‌గా విధుల్లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. అనంతరం జిల్లా అధికారులతో ప్రధాన సమావేశ మందిరంలో శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి శాఖల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## డిగ్రీ కళాశాల అడ్మిషన్‌పోస్టర్ ఆవిష్కరణ

*జనగామ టౌన్, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :*



డిగ్రీ కళాశాల అడ్మిషన్ పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగిందని జనగామ ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.నర్సయ్య తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపక సంఘం రాష్ట్రస్థాయిలో (టీజీసీజీటీఏ) డిగ్రీ కళాశాలల అడ్మిషన్ పోస్టర్లను ముద్రించారని తెలిపారు. శనివారం జనగామ పట్టణంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పోస్టర్లను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్య అందరికి అందాలని, ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అడ్మిషన్ పోస్టర్లను ముద్రించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏవోసులేమాన్, టీజీసీజీటీఏ జనగామ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ కలువల శ్రీనివాస్, జిల్లా సెక్రటరీ డాక్టర్ రవిప్రసాద్, జనగామ యూనిట్ ప్రెసిడెంట్ పప్పుల శైలజ, సెక్రటరీ డాక్టర్ ఎస్.రాజేష్‌కుమార్, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బీజేపీ జనగామ మండల అధ్యక్షులుగా లద్దునూరి మహేశ్

*జనగామ రూరల్, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :*



జనగామ రూరల్ మండల బీజేపీ నూతన అధ్యక్షుడిగా లద్దునూరి మహేశ్ ఎన్నికయ్యారు. ఈమేరకు శనివారం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత్‌రెడ్డి నియామక పత్రాన్ని అందచేశారు. నూతనంగా ఎన్నికైన బీజపీ మండల అధ్యక్షులు లద్దునూరి మహేశ్ మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతలకు కట్టుబడి ఉంటానని, అధిష్టానం ఆదేశాలను పాటిస్తూ పార్టీకి విధేయత కలిగిన సైనికుడిగా పనిచేస్తానని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటం చేసూనత పార్టీ బలోపతానికి కృషిచేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి జనగామ రూరల్ మండల అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చినటువంటి జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి, కెవిఎల్ఎన్.రెడ్డి, సరికొండ విద్యాసాగర్‌రెడ్డికి, మార్క ఉపేందర్, కొంతం శ్రీనివాస్, శివరాజ్‌యాదవ్, ఉడుగుల రమేష్ తోపాటు తోటి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## బీజేపీ యువమోర్చ జిల్లా అధ్యక్షునిగా రాజావెంకటనరసింహారెడ్డి

*జనగామ టౌన్, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :*





భారతీయ జనతాపార్టీ యువమోర్చ జనగామ జిల్లా అధ్యక్షునిగా జంగా రాజా వెంకట నరసింహారెడ్డినియమితులయ్యారు. జనగామ జిల్లాకేంద్రంలోని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి భారతీయ జనతాపార్టీ యువమోర్చ జనగామ జిల్లా అధ్యక్షునిగా జంగా రాజా వెంకట నరసింహారెడ్డిని నియమిస్తు నియామక పత్రం అందచేశారు. ఈసందర్భంగా రాజా వెంకట నరసింహారెడ్డిమాట్లాడుతూ తనపై విశ్వాసంతో యువమోర్చ జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డికి, అదేవిధంగా పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకలకు కృతజ్ఞతలు తెలియచేశారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి భారతీయ జనతాపార్టీ బలోపేతానికి కృషిచేస్తానని ఆయన తెలిపారు. కాగా, రాజా వెంకట నరసింహారెడ్డి విద్యార్థి దశలో ఏబీవీపీ నాయకునిగా, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు.

## కాల్పులు జరిపిన పోలీసులను కఠినంగా శిక్షించాలి

*జనగామ టౌన్, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :*




ఢిల్లీలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టభద్రత కోసం పోరాడుతున్న పంజాబ్ హర్యానా రైతులపై పోలీసులు జరిపిన కాల్పుల్లో ఒక రైతు మరణించడంపట్ల పోలీసుల చర్యను ఖండిస్తూ వారిని కఠినంగా శిక్షించాలని బీకెఎంయు వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళంపల్లి జనార్దన్ డిమాండ్ చేశారు. జనగామ పట్టణంలోని జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మంగళంపల్లి జనార్దన్ మాట్లాడుతూ ఈనెల 26న దేశవ్యాప్త పిలుపులో భాగంగా జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమంలో ప్రజాస్వామ్య వాదులు పాల్గొని ఖండించాలని తెలిపారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టభద్దత కోసం పోరాడుతున్న రైతులపై పోలీసుల కాల్పులు నిలుపుదల చేయాలని, విద్యుత్ సరవణ బిల్లు ద్వారా విద్యుత్ కోతలు ఆపాలని, రైతులకు తగిన రక్షణ కల్పించాలని, అలాగే మూడు వ్యవసాయ సాగు చట్టాలను ఉపసంహారించాలన్నారు. దేశవ్యాప్త ఆందోళనలో అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో పిట్టల కుమార్, బంటుపాండు, రాజు, నల్లపెద్ద మిశయ్, శాడ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షునిగా పుప్పాల వేణు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :*



మండలంలోని మండలగూడెం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ పుప్పాల వేణు బీజేపీ మండల అధ్యక్షుడిగా నియమిస్తు జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన పుప్పాల వేణు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన గ్రామ, మండల, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కడియం

*జనగామ టౌన్, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సింగరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కుమారుడైన రాకేష్‌రెడ్డి-మౌనిక వివాహానికి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. జనగామ జిల్లాకేంద్రంలోని సాయిరాం కన్వెన్షన్ హాల్‌లో జరిగిన పెళ్లి వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యులు మారజోడు రాంబాబు, మాజీ సర్పంచ్ పెండ్లి మల్లారెడ్డి, నాయకులు చెంచు రమేష్, వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లిలో చోరీ

**- రూ.1.74లక్షల వస్తువుల అపహరణ**

*రఘునాథపల్లి, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని రైల్వేస్టేషన్ దగ్గరలో ఆరు ఇండ్లలో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పార్వతు యాదగిరి ఈనెల 21న ఇంటికి తాళంవేసి మేడారం సమ్మక్కసారలమ్మ జాతరకు వెళ్లారు. ఇదే అదనుగా భావించిన గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న బీరువా తెరిచి అందులో ఉన్న 25గ్రాముల నెక్లెస్, రెండుజతల వెండిపట్టిలు, ఒక జత వెండి కాళ్ల కడియాలు దుండగులు దొంగిలించారు. వీటివిలువ సుమారు రూ.1.74లక్షలు ఉంటుందని బాధితుడు తెలిపారు. అదేవిధంగా వరదాటి భాస్కర్, అన్నపురెడ్డి శ్రవణ్‌కుమార్, అన్నపురెడ్డిసతీష్, అన్నపురెడ్డిరేణుక, అన్నపురెడ్డి యాదమ్మ ఇండ్లలో సైతం చోరీకి పాల్పడినట్లు వివరాలు ఇంకా తెలియాల్సి ఉందన్నారు.



# సమ్మక్క-సారలమ్మల వనప్రవేశం

**-ముగిసిన మేడారం జాతర**

**-పూర్తయిన హుండీల లెక్కింపు**

*నల్లబెల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రజల ఆరాధ్యదైవమైన సమ్మక్క-సారలమ్మ జాతర శనివారం వనదేవతలు వన ప్రవేశం కావడంతో మండలంలోని నాగరాజుపల్లి శివారు మద్దిమేడారం, గోవిందాపూర్‌శివారు టేకులమేడారం జాతర ముగిసింది. జాతర పూజారులు, శివసత్తులు శనివారం మధ్యాహ్నం సమ్మక్క-సారక్క, పగిడిద్దరాజు, జంపన్న, నాగులమ్మ, గోవిందరాజులు, సౌడలమ్మ వనదేవతలను వనప్రవేశం చేయించారు. దీంతో మద్దిమేడారం, టేకుల మేడారంజాతర ముగిసింది. గత నాలుగు రోజులుగా అంగరంగ వైభవంగా జరిగిన సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తులు తమ మొక్కులను సమర్పించడంతో పాటు పాడిపంట సమృద్ధిగా పెరిగి కుటుంబాలన్ని ఆయురారోగ్యాలతో ఉండేటట్లు



జీవించమని కోరుకున్నట్లు భక్తులు పేర్కొన్నారు. ఎత్తుబెల్లాలు, డప్పు చప్పుళ్ల కోలాటాలు, ఎదుర్కోళ్ల హంగామ, సాంప్రదాయ నృత్యాలతో జాతర అంబరాన్ని అంటేవిధంగా కొనసాగింది.

**ముగిసిన హుండీల లెక్కింపు....**

మద్దిమేడారం జాతరలోని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు కార్యక్రమం శనివారం ముగిసింది. గత సంవత్సరం రూ.2,86,191, హుండీ ఆదాయంతో పాటు తైబజార్ హర్రాసు ద్వారా ఈ ఏడు జాతరకు హుండీ ఆదాయం 3,38,432 హుండీ ఆదాయంతో పాటు తైబజారు ఆదాయం వచ్చినట్లు గత జాతర కంటే ఈ జాతరకు సుమారు 54వేల రూపాయలు ఎక్కువ వచ్చినట్లు సంబంధిత దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ నందనం కవిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎస్ఐ నైనాల నగేష్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, దేవాదాయ శాఖ ఇంచార్జి అధికారి బిక్షమచారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో పాటు మద్దిమేడారం జాతర పూజారులు దురిశెట్టి సమ్మయ్య-సమ్మక్క, నాగరాజు, హరికృష్ణ, సువర్ణతో పాటు జాతర చైర్మన్ గాదె సుదర్శన్‌రెడ్డి, కమిటీ సభ్యులు, టేకుల మేడారం జాతర చైర్మన్ ఆగబోయిన సదానందం, పూజారులు కుంజ స్వామి, వాసం తిరుపతమ్మ, నాగరాజు, పుష్ప, సారమ్మ, నర్సయ్యతో పాటు పలు గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మద్దిమేడారం అంతా శుభ్రం

*నల్లబెల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



మండలంలోని నాగరాజుపల్లి శివారు మద్దిమేడారం జాతరతో పాటు గోవిందాపూర్ శివారు టేకుల మేడారంలో గత ఐదు రోజులుగా జరిగిన సమ్మక్క-సారలమ్మ జాతర శనివారంతో ముగియడంతో పంచాయతీ సిబ్బంది కార్యక్రమాలు చేపట్టారు. సమ్మక్క-సారక్క పగిడిద్దరాజు, గోవిందారాజు స్వామి జంపన్న నాగులమ్మ సౌడాలమ్మ వనం మైసమ్మ వన ప్రవేశం చేయించినట్లు జాతర పూజారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జాతర పరిసరాలలో ఉన్న ప్లాస్టిక్‌తో పాటు చెత్తను పంచాయతీ సిబ్బంది తొలగిచారు. కొన్ని చోట్ల బురదమయంగా ఉండడంతో అక్కడ రోగ నివారణ చర్యల్లో భాగంగా బ్లీచింగ్ ఫౌడర్ చల్లి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పేర్కొన్నారు. పలు చోట్ల కొంత మంది భక్తులు ఇంకా అమ్మవారి దర్శనం కోసం డేరాలు వేసుకొని ఇక్కడే వంటావార్పు చేపట్టారు. మొత్తంగా శనివారం వనదేవతల వన ప్రవేశంతో జాతర ముగిసింది. పంచాయతీ రెవిన్యూ వైద్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వ్యాపారి ఇంట్లో చోరి 87వేల రూపాయల విలువ గల ఆబరణాల అపహరణ

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు**

*నల్లబెల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

ఓ వ్యాపారి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడి 87వేల రూపాయల విలువగల వెండి, బంగారు వస్తువులను అపహరించిన సంఘటన మండలంలోని శనిగరం గ్రామశివారులో చోటుచేసుకుంది. బాధితులు, పోలీసుల కథనం ప్రకారం శనిగరం గ్రామానికి చెందిన కూస కర్ణాకర్ అనే వ్యాపారి నల్లబెల్లి మండల కేంద్రంలో కిరాణం షాపు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం మద్దిమేడారం జాతరకు కుటుంబసమేతంగా వెళ్లి అమ్మవార్లను



దర్శించుకొని ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటితాలం పగులకొట్టి బీరువా తలుపులు తీసిన గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 87వేల విలువ గల వెండి బంగారు వస్తువులను అపహరించారు. ఈ సంఘటనపై బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ నైనాల నగేష్ పేర్కొన్నారు.

## మూడు లైన్లకు అనుగుణంగా ప్లాట్ఫామ్ నిర్మించాలి

*నెక్కొండ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



నెక్కొండ ప్రాంత రైల్వే ప్రయాణికులు అందరి తరుపున నెక్కొండ పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు రైల్వే అధికారులకు ముఖ్యమైన మూడు డిమాండ్లపై ఇవాళ విజ్ఞాపన పత్రం ఇచ్చారు. నెక్కొండ రైల్వే స్టేషన్లో కొత్తగఆ వేసిన మూడు లైను మీద కూడా అనేక రైళ్లు ఆగుతున్నందున మూడు లైన్లకు అనుగుణంగా ప్లాట్ఫామ్ నిర్మించాలని, రెండో ప్లాట్ఫారం వరకు ఉన్న బ్రిడ్జిను మూడో ప్లాట్ఫారం వరకు విస్తరించాలని, మూడవ ప్లాట్ఫారం పైన బుకింగ్ కౌంటర్ ఏర్పాటు చేయాలని రైల్వే స్టేషన్ మాస్టర్ సుశీల్‌కుమార్ పాండేకు విజ్ఞాపన పత్రం అందించాలని వినతిపత్రిన్న కేంద్ర రైల్వే శాఖ మంత్రికి, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌కి కూడా పంపాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ నాయకులు గటిక విజయ్‌కుమార్, అంబాల రాంగోపాల్, గోరంట్ల వెంకటనారాయణ, డాక్టర్ కుమారస్వామి, పులి ప్రసాద్, నేతుల సారంగపాణి, గన్ను కృష్ణ, రాపోలు యాకయ్య, కొల్లు కృష్ణారెడ్డి, పుట్టపాక యాదగిరి, ఈదునూరి వెంకటేశ్వర్లు, వెంకటాద్రి, ఐలయ్య, ధనుంజయ, జమజ్యోతి, రాజేంద్రప్రసాద్, గుంటుపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వన దేవతలను దర్శించుకున్న మాజీ ఎంపిపి

*నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

మేడారం సమ్మక్క-సారలమ్మలను ఖానాపురం మాజీ ఎంపిపి, కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కల్లపల్లి రవీందర్‌రావు శనివారం దర్శించు కున్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకొని తల్లుల దీవెనలు ప్రజా ప్రభుత్వం ఉండాలని, ప్రజలందరు సు:ఖసం తోషాలతో



ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంధం నరేందర్, ఖానాపురం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాని, నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బల రమణారెడ్డి, అయోధ్యనగర్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పెండ్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## టీఎంఆర్ఎస్‌లో కత్ముల్ ఖురాన్ కార్యక్రమం

*నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



టిఎంఆర్ఎస్ అండ్ జెసి నర్సంపేట బాలికల పాఠశాలలో 26 మంది విద్యార్థులు ఖురాన్ చదవడం పూర్తయిన సందర్భంగా కుత్ముల్ ఖురాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీపాల, అరబిక్‌టీచర్ రేష్మ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ శ్రీపాల మాట్లాడుతూ ఖురాన్ చదివిన ఖురాన్లోని ప్రతి విషయాన్ని నియమ నిబంధనలను నిజ జీవితంలో పాటించి ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని ఆశీర్వదించారు.

## జర్నలిస్ట్ శంకర్‌పై దాడి దుర్మార్గమైన చర్య

*నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



హైదరాబాద్ ఎల్బీనగర్‌లో తెలంగాణ దినపత్రిక సీఈవో అండ్ ఎడిటర్ శంకర్‌గౌడ్‌పై దుండగులు దాడి చేసి కొట్టడం దుర్మార్గమైన చర్య అని గౌడ జన హక్కుల పోరాట సమతి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజాలు చెప్పే జర్నలిస్టులపై భౌతిక దాడులకు పాల్పడడం సిగ్గు చేటన్నారు. తన కాలం ద్వారా అవినీతిని ప్రజలకు, ప్రభుత్వంనకు తెలియచేస్తున్నాడనే కక్షతో కొందరు రౌడీలు దాడి చేసి కట్టడం దారుణమన్నారు. నిక్షపక్షపాతంగా వార్తలు రాసే వారిపై దాడులు చేయడం వంటి చర్యలు పత్రికా స్వాతంత్ర్యాన్ని హరించడమేనని ఆయన పేర్కొన్నారు. నియంత పోకడలు, ప్రజాస్వామ్య విధానానికి వ్యతిరేకమైనవన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా జర్నలిస్టుల విషయంలో పాలకుల పోకడలు మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేస్తామని, పత్రికా స్వేచ్ఛను కాపాడుతామని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఆ హామీలు గాలికి వదిలేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వాల తప్పులను వార్తలతో ఎత్తిచూపితేనే పాలకులు సరిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే 10 సంవత్సరాల జైలు శిక్ష అని ప్రకటించిన తర్వాత కూడా దాడులు జరగటం దారుణమన్నారు. ఏది ఏమైనప్పటికి పత్రికా, మీడియా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. జర్నలిస్ట్ శంకర్‌గౌడ్‌పై దాడులకు పాల్పడిన వారు ఎంతటివారైనా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని రమేష్గౌడ్ డిమాండ్ చేశారు. కొందరు దుండగుల దాడికి గురైన శంకర్‌గౌడ్‌కు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ న్యాయం జరిగే వరకు అండగా ఉంటుందని రమేష్‌గౌడ్ తెలిపారు.

## డిఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున 50 కేజీల బియ్యం వితరణ

*నర్సంపేట ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

దాసరి పల్లె గ్రామంలో ఇటీవల గుండెపోటుతో గొల్లైన రజిత మరణించిన విషయం తెలిసిందే ఇట్టి విషయం డిఆర్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దాసరి రాజిరెడ్డికి



విషయం తెలపగా సదరు కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని పంపిణి చేసి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెండెల శ్రీనివాస్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# గుమ్మడి శ్రీదేవికి వరించనున్న మార్కెట్ ఛైర్మన్..!?

*చిట్యాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు గుమ్మడి శ్రీదేవికి చిట్యాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి వరించనుందని నాయకులు, విశ్లేషకులు భావిస్తున్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అనుచరులుగా గుమ్మడి శ్రీదేవి, సత్యనారాయణలు ఆయన వెన్నంటి పనిచేశారు. ఇటీవల బిఆర్ఎస్ పార్టీ మార్కెట్ కమిటీలను ప్రభుత్వం రద్దు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. రిజర్వేషన్‌లను సైతం ప్రభుత్వం ప్రకటించింది. చిట్యాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవికి ఓసి మహిళా రిజర్వేషన్‌గా కేటాయిస్తూ ప్రకటన జారీ చేసిన విషయం విధితమే. అయితే ఓసి మహిళగా పార్టీకి అత్యుతత్మ సేవలందించిన గుమ్మడి శ్రీదేవి పేరును పరిగణలోకి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇందుకు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా అధిష్టానం అనుకూలంగా ఉందనే సంకేతాలు ఉన్నాయి. చిట్యాల మార్కెట్ పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి సఫరేట్ మార్కెట్ కమిటీగా ఆవిర్భావించిన నుండి ఛైర్మన్ పదవి మొగుళ్లపల్లి మండలం ఇసిపేట గ్రామానికి చెందిన కుదారి రమేష్‌ను నియమించింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు నియమించగా అతి స్వల్పకాలం విధులు నిర్వహించారు. ప్రభుత్వం మారడంతో ఉన్న ఫలంగా పాలకవర్గాన్ని రద్దు చేసిన విషయం తెలిసిందే. త్వరలో ప్రకటించనున్న మార్కెట్ ఛైర్మన్ పదవి గుమ్మడి శ్రీదేవికి వరించ నుందని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నారు.



## ఘనంగా గోదావరి నది హారతి..

*కాళేశ్వరం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర ఆలయంలో గోదావరి నది హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాదాయ ధర్మదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు ప్రతి నెల పౌర్ణమిన గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయ అర్చకులు ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగానే శనివారం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామివారి దేవస్థానం నుండి మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, కోలాటాలతో గోదావరి నది వద్దకు వెళ్లి అర్చక వేద పండితులు గోదావరి నది హారతి క్యాక్రమాన్ని నిర్వహించారు. ఆలయ సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య, కామిడి రాంరెడ్డి, నిజామాబాద్ కోలాట బృందం, ఆలయ సిబబంది, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రామశాఖ ఉపాధ్యక్షుని ఆధ్వర్యంలో శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

*కాళేశ్వరం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను బస్టాండ్ కూడలీలో శ్రీపదరావు విగ్రహా: వద్ద కాళేశ్వర గ్రామశాఖ ఉపాధ్యక్షులు షేక్ బాబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..మంథని నియోజకవర్గంలో ఏచిన్న ఆపద వచ్చినా యువనేత శ్రీనుబాబు ముందు వరుసలో ఉంటారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచే పెద్దపల్లి ఎంపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి తీరుతామన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిఆర్ఎస్ పగటి వేషగుళ్ల ప్రెస్‌మీట్‌లు పెట్టి నీచపు రాజకీయాలు చేస్తున్నారని, పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన మీరా మాట్లాడేది అని వారు మండిపడ్డారు. కార్యక్రమంలో ప్రచార కమిటీ అధ్యక్షుడు షేక్ షఖీల్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మెంగాని అశోక్, మైనారిటీ సెల్ జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ జానీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు, గ్రామశాఖ అధ్యక్షుడు మంగాయి లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి మాదుగుల పవన్ శర్మ, సీనియర్ నాయకులు గండెసిరి సత్యనారాయణ, గండెసిరి మధుసూదన్, మాచర్ల సారయ్య, అమృతపు సారయ్య, మాచర్ల అరుణ్, బండెల సుశ్మిత్, లేతకరి రవి, పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన సీపీ నాగరాజు

*నర్సంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటను హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ డీ.నాగరాజు సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.మల్లం నవీన్ అధ్యక్షతన కళాశాల బృందం, విద్యార్థిని విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.మల్లం నవీన్ మాట్లాడుతూ నాగరాజు తమ కళాశాలకు రావడం చాలా సంతోషం కలిగించిందని తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ సమాజంను సజావుగా నడిపించేందుకు నాలుగు ధర్మాలు వ్యవసాయం, భోదనా, వైద్యం, రక్షణ చాలా కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గురువు యొక్క బాధ్యత సమాజం పట్ల చాలా ప్రత్యేకం అని తెలుపుతూ గురువులు విద్యార్థులకు తరగతి గదుల్లో నిర్దేశిత పాఠ్యాంశాలే కాకుండా సమాజం పట్ల అవగాహన, బాధ్యత నేర్చాలని సూచిస్తూ నైతిక విలువలతో కూడిన విద్య బోధించాలని తెలిపారు. తనదైన ప్రత్యేక రీతిలో అందరిని సంభోదిస్తూ అమ్మ చెంప దెబ్బకు, గురువు బెత్తం దెబ్బకు మారని విద్యార్థి పోలీస్ లాఠీ దెబ్బ తినాల్సి వస్తుందని హాస్యాస్పదంగా హెచ్చరించారు. విద్యార్థి విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకు కృంగి పోకూడదని సూచిస్తూ క్షణిక ఆవేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకోకూడదని సూచించారు. సమస్యలు ప్రతి ఒక్కరికి జీవితంలో భాగమేనని తెలుపుతూ సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని విజయాలను సాధించాలని తెలిపారు. జీవితం చాలా విలువైనదని చెబుతూ ప్రతి ఒక్కరి జీవితంపై చాలా మంది ఆధారపడి ఉంటారని తెలుపుతూ వారి అందరి పట్ల మన కర్తవ్యం నిర్వర్తించాలని తెలిపారు.

## బీజేపీ మండల అధ్యక్షునిగా కాసాని సత్తయ్య యాదవ్

*దేవరుప్పుల, ఫిబ్రవరి24 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండల బీజేపీ నూతన అధ్యక్షుడిగా మండలకేంద్రానికి చెందిన కాసాని సత్తయ్య యాదవ్ ఎన్నికయ్యారు. ఈమేరకు శనివారం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత్‌రెడ్డి నియామక పత్రాన్ని అందచేశారు. నూతనంగా ఎన్నికైన బీజపీ మండల అధ్యక్షులు కాసాని సత్తయ్య యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండలపార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకున్న నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి పార్టీ సిద్ధాంతలకు కట్టుబడి ఉంటానని, అధిష్టానం ఆదేశాలను పాటిస్తూ పార్టీకి విధేయత కలిగిన సైనికుడిగా పనిచేస్తానని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటం చేసూనత పార్టీ బలోపతానికి కృషిచేస్తానన్నారు.

## మృతుడి కుటుంబానికి సహచరుల ఆర్థిక సహాయం

*చిట్యాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



మండలకేంద్ర శివారు మహరాజుల కాలనీకి చెందిన మైదం సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మృతుడి సహచరులు వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు ఉపక్రమించారు. రూ.11వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో 1988-89 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు శృంగారపు రంగాచారి, వాసికంటి మల్లేషం, గాజుల రమేష్, దేశెట్టి రాజు, జివివి ప్రసాద్ రెడ్డి, కట్ల సదయ్య, బుర్ర కుమారస్వామి, ముప్పిడోజు భిక్షపతి, ప్రభాకర్, పుట్టకొక్కుల రవీందర్, శ్రీపతి కృష్ణమూర్తి, దువ్వల వెంకటేశ్వర్లు తదితరులు ఆర్థిక సహాయం చేసిన వారిలో ఉన్నారు.

## ఘనంగా యువనేత దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**-విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేత**

**-శంకరాంపల్లిలో ఘనంగా జన్మదిన వేడుకలు**

*కాటారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



ఘనంగా యువనేత దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను శంకరాంపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి తీపి పంకాలు చేసుకున్నారు. అనంతరం దేవరాంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9, 10విద్యార్థులకు యువనేత దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పరీక్ష ప్యాడ్లు, పెన్నులను శంకరాంపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో శంకరాంపల్లి తాజా మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, దుద్దిళ్ల అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్టీసీకి రూ.11.2లక్షల ఆదాయం

**-పరకాల డిపో మేనేజర్ రవిచందర్**

*చిట్యాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*

మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు కౌంటర్ ద్వారా ఆర్టీసీకి రూ.11.2లక్షల ఆదాయం లభించినట్లు పరకాల డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. మండలకేంద్రం నుండి 134ట్రిప్పులలో 4,500మంది భక్తులను తరలించినట్లు చెప్పారు. వీరి ద్వారా లక్ష 2వేల ఆదాయం వచ్చిందని ఆయన చెప్పారు. ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకున్న భక్తులకు మేనేజర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్యాంపు ఇంచార్జ్ మాస్ కొమురయ్య, సిబ్బంది సాదా నందకుమార్, క్యాతం రాజేందర్, నరసింహ రాములు, యాదగిరి తదితరులు ఉన్నారు.

# ఘనంగా బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**-గ్రామదేవతకు ప్రత్యేక పూజలు**

**-పాల్గొన్న ఎమ్మెల్యే**

**మురళినాయక్ దంపతులు**



మహబూబాబాద్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త

మహబూబాబాద్ బొడ్రాయి గ్రామదేవత ప్రథమ వార్షికోత్సవ వేడుకలు మొదటి రోజు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వర పూజా, గోపూజ, స్వస్తిహాచనము, స్థల శుద్ధి పూజా కార్యక్రమాలు చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. అనంతరం మంటపారాధనలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ సతీసమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించగా డిసిసి జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, వారితో పాటు మున్సిపల్ చైర్మన్, బొడ్రాయి కమిటీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉదయం 10గంటల నుండి మహిళలు, ఇంటి ఆడబిడ్డలచే జలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం 3గంటల నుండి మూలమంత్ర హవనము, దుర్గా హవనము, ప్రదోష పూజ తదితర పూజా కార్యక్రమాలతో మొదటి రోజు పూర్తి అయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, సిరి సంపదలతో తులతూగాలని గ్రామదేవతను వేడుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామదేవత దీవెనలు పట్టణ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని వేడుకున్నారు. రైతులు పాడిపంటలతో ఆనందంగా ఉండాలని ఎవరికి ఏ కష్టం రాకుండా కాపాడాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఘనపురపు అంజయ్య, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, చిందిరాల జ్ఞానేశ్వర్ దంపతులు, భూక్య సునిల్ దంపతులు, భూక్య పద్మ, దేవి, బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# ఇంటింటికి మేడారం దేవతల బంగారం పంపిణీ

**-డిహెచ్‌పి కార్యనిర్వహక్ గొర్రె చిట్టిబాబు**

మహబూబాబాద్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త



సమ్మక్కసారలమ్మల స్ఫూర్తితో ప్రతి ఒక్కరిలో ఆద్యాత్మిక చైతన్యాన్ని పెంపొందింపజేస్తామని దళిత హిందూ పరిషత్ కార్యనిర్వహక్ గొర్రె చిట్టిబాబు అన్నారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని హన్మంతునిగడ్డ, మందుల బజార్, వేణుగోపాలస్వామి గుడి ప్రాంతాలలో సనాతన మహిళా శక్తి ఆధ్వర్యంలో ఇంటింటికి మేడారం సమ్మక్క సారలమ్మ దేవతల బంగారం, పసుపు కుంకుమలు, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మక్క సారలక్కలు ఆధ్యాత్మికతకు ప్రతీకలని, సమాజం శాంతి సౌఖ్యాలతో ఉండాలని అన్నివర్గాల్లో భక్తి భావనలు పెంపొందించేందుకు డిహెచ్‌పి అనేక సేవా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి బాధ్యురాలు శ్రీలత, సునీత సారంగపాణి, సైలమ్మ, లింగంపల్లి సుగుణ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యువత మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవాలి

మహబూబాబాద్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త



నేటి యువత మహనీయుల జీవిత చరిత్రలను తప్పనిసరిగా తెలుసుకోవాలని గిరిజన సామాజిక చైతన్య వైధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. శనివారం జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్స వ్‌టోప్పోకు బి.ఆర్ అంబేద్కర్, పూలే, సావిత్రిబాయిపూలే, సాహూ మహరాజన్, నారాయణగురుల జీవిత చరిత్ర పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచీకరణలో భాగంగా ప్రతి ఒక్కరు మహనీయుల జివిత చరిత్రలను తెలుసుకోవాలని వారి అడుగు జాడల్లో నడువాలన్నారు. వారి ఆశయాలను ముందుకు నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వాసం ఆనంద్‌కుమార్, ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సుగురు ఐలయ్య, కొప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతును హత్య చేయడం హేయమైన చర్య

మరిపెడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్త

శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతు శుభకరన్‌సింగ్ పై బిజెపి ప్రభుత్వం పోలీసులచే వాయుగోళాలతో దాడులు చేయించి రైతు హత్యకు కారణమైందని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య విమర్శించారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో రైతులపై కాల్పులు జరుపడానికి కారణమైన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, హర్యానా సిఎం ఇద్దరు కూడా నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామ చేయాలన్నారు. రైతుపై కాల్పులు జరిపిన పోలీసులపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం వెంటనే మరణించిన రైతు కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రెషియా ప్రకటించాలన్నారు. రైతులకు ఇచ్చిన అనేక వాగ్ధానాలు అమలు చేయకుండా కేంద్రప్రభుత్వం రైతు వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుందని మండిపడ్డారు. దేశానికి వెన్నుముక అని చెప్పుకునే ప్రభుత్వాలు రైతులపై పాశవికంగా దాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. వెంటనే రైతులపై దాడులును వెంటనే ఆపాలని లేనియోడల దశలవారిగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకన్న, సైదులు, నాగయ్య, మైసయ్య, ఎర్ర వెంకన్న, వెంకన్న, రాములు, రవి, జంపయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.




# దాతల ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు

**-హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్సకు రోజుకు లక్షన్నరకు పైగా ఖర్చు -చేయూతనందించి ప్రాణాలు నిలబెట్టాలని కన్నీటి వేడ్కోలు**

గార్ల, ఫిబ్రవరి24 ప్రభాతవార్త:



ఇంట్లో జారిపడి తలకు బలమైన గాయమై హైదరాబాద్ నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేదకుటుంబానికి చెందిన ముస్లీం మహిళా ఆసుపత్రి ఖర్చులు పెట్టుకోవడానికి ఆర్థిక స్థోమత లేక ఆర్థిక సహాయం కోసం ఆపేద కుటుంబం కన్నీటితో వేడ్కొంటున్నారు. మండల కేంద్రంలోని ముస్లీం బజారుకు చెందిన పేదకుటుంబానికి చెందిన షేక్ షాహీదా భర్త హుస్సెన్‌బేగ్ ఆటో నడుపుతు జీవనం సాగిస్తున్నారు. గత వారం క్రితం షాహిదా ఇంట్లో కాలుజారిపడి తలకు బలమైన గాయం కాగా కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా తలకు బలమైన గాయం కావడంతో మెదడు నరాలు దెబ్బతిన్నాయని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ప్రస్తుతం వైద్యఖర్చులు రోజుకు లక్షన్నర రూపాయలు అవుతున్నాయని, పాప షేక్ తస్లీమా చదువుకుంటుంది, పాపపెండ్లీ కోసం సంపాదించి పొదుపు చేసిన డబ్బులు కాస్తా ఖర్చుపెట్టడం జరిగిందని, ప్రస్తుతం చిల్లిగవ్వ లేవని ఇంకా మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు నిలబెట్టుటకు దాతలు ఆర్థికంగా సహకరించి ప్రాణభిక్షపెట్టాలని కుటుంబ సభ్యులు చేతులు జోడించి కన్నీటితో వేడ్కొంటున్నారు. దాతలు తమ ఆర్థిక సహాయంను గూగుల్‌పే, ఫోన్‌పే గల 9849313868 సెల్‌నంబర్‌కు సహాయం అందించాలని కోరుకుంటున్నారు.

# ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

గార్ల, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:

మండల పరిధి గోపాలపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్ళిన ప్రధానోపాధ్యాయులు సత్యం, ఉపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి, లను ఘనంగా వీడ్కోలు పలికారు. బుధవారం పాఠశాలలో విడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ప్రధానోపాధ్యాయులు మోకాళ్ళ రామచంద్రు అధ్యక్షతన పూలవ వాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంకితభావంతో పనిచేసే ప్రతి ఉద్యోగికి సమాజంలో ప్రత్యేక స్థానం ఉంటుందని సూచించారు. ప్రతిఒక్కరికి బదిలీలు తప్పవని నాణ్యమైన విద్యనందించి విద్యార్థుల హృదయాల్లో నిలవాలని ఈసందర్భంగా ఆయన పెర్కొన్నారు. ఉపాధ్యాయులు బి.శివ, భాస్కర్, రాజేశ్వరీ, వీరభద్రం, వీరస్వామి, వీరన్న, ఎస్ఎంసి చైర్మన్ దోసు అరుణ, సంఘంబాధ్యులు భద్రునాయక్, బాలాజీ, వీరస్వామి, రాము, చింతనిప్పు రమేష్, గ్రామపెద్దలు, పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, తదితరులున్నారు.

# సద్గురు సంతుసేవాలాల్ మహరాజ్ జయంతి

గార్ల, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:

సద్గురు సంతుసేవాలాల్ మహరాజ్ 283జయంతిని సేవాలాల్ మండల కమిటి సహకారంతో, గ్రామకమిటి ఆద్వర్యంలో మండల పరిధి పీక్లితండా గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం సేవాలాల్ సేనా వ్యవస్థాపకులు భూక్య సంజీవనాయక్ గ్రామకమిటి ఆద్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి భోగబండారో కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా నిర్వహించారు. ఈసందర్భంగా సంతుసేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిగా పూజలు నిర్వహించారు. అనంతరం కమిటి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మహాఅన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. సవాలాల్ సేనా జిల్లా అద్యక్షులు నందులాల్‌నాయక్, రాష్ట్ర కార్యదర్శి ధరావత్ వెంకన్ననాయక్, నియోజకవర్గ ఇన్‌చార్జి శివనాయక్, తదితరులున్నారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న టిసిసి పరీక్షలు

మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త

టెక్నికల్ కోర్స్ సర్టిఫికెట్ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరుగుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు శనివారం తెలిపారు. మొదటి రోజు 1001సెంటర్‌లో 195మందికి గాను 104మంది హాజైయ్యారన్నారు. 1002 సెంటర్‌లో 70మందికి గాను 54మంది హాజరయ్యారన్నారు. మొత్తంగా 265మందికి గాను 158మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. నేడు టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ పరీక్షలు వ్రాసే వారు సొంత కుట్టుమిషన్‌తో పాటు వస్తువులు తెచ్చుకోవాలన్నారు. పరీక్ష నిర్వహణలో ఎసిజిఈ మందుల శ్రీరాములు, సిఎస్, డివోఎస్ తదితరులు ఉన్నారు.

# రైతుల డిమాండ్‌లను పరిష్కరించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త

దేశ రాజధాని ఢిల్లీలో ధర్నా చేస్తున్న రైతన్నల డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పర్వత కోటేష్, హలావత్ లింగన్నలు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక చౌరస్తాలో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పంటకు గిట్టుబాటుధర, విద్యుత్ ప్రైవేటీకరణను ఆపాలని, వ్యవసాయ వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వం కాల్పులు జరిపి రైతు శుభకరణ్‌ను బలితీసుకోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని రాబోయే ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవడం ఖాయం అన్నారు. రైతు హత్యకు కారణమైన పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతు కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం అందించాలన్నారు. బాలమల్లు, దేవేందర్, హుస్సెన్, అమీర్, చైతన్య, కాటంరాజు, వేణు, సుధాకర్, మధు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## చదువుతోపాటు ఆదర్శంగా నిలువాలి

నర్సింహులపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతోపాటు మంచి జీవిన విధానంతో నలుగురికి ఆదర్శంగా వంతంగా నిలువాలని మోడల్‌స్కూల్ ఎచ్‌ఎం ఆనంద్‌బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో ఇంటర్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు విడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తిచేసుకున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం ఇంటర్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో విద్యార్థులు తమ అనుభవాలను, వారు కొత్తగా నేర్చుకున్న విషయాలను, అనుభూతులను గుర్తుకు చేసుకున్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎచ్‌ఎం ఆనంద్‌బాబు మాట్లాడుతూ....విద్యార్థులు చదువుతోపాటు వ్యక్తిగత విలువలు, సమాజ సాంప్రదాయాలను, పెద్దలను



గౌరవించాలని, వారి జీవన విధానంలో భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహావిష్కరణ కరపత్రాల ఆవిష్కరణ

నర్సింహులపేట,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మండలంలోని జయపురం గ్రామంలో మార్చి 3న డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహా ఆవిష్కరణకు సంబంధించిన కరపత్రాన్ని స్థానిక ఎస్సై గుండ్రాతి సతీష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ...ప్రపంచంలో గొప్ప మేదావి డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని జయపురం గ్రామంలో నెలకొల్పడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందుల యాకన్న, నర్సింహారెడ్డి, నెలకుర్తి సత్తిరెడ్డి, అశోక్‌రెడ్డి, పిడి వెంకట్‌రెడ్డి, కసిరెడ్డి లింగారెడ్డి, ఎఎంసీ చైర్మెన్ రావుల శ్రీను, కారోబార్ అన్నంగి శేఖర్, దారం వెంకటమల్లు, మందుల



వెంకన్న, చుక్క అశోక్, మల్లారెడ్డి, హరీష్, వినయ్, విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మందుల యాకుబ్, సుమర రవి తదితరులు పాల్గొన్నారు.

## మహాముత్తారంలో ఘనంగా శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

మహాముత్తారం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మహాముత్తారం మండలకేంద్రంలో శనివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. దివంగత నేత జాతశత్రువు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు అకాల మరణం పొందిన తర్వాత శ్రీపాదరావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని శ్రీధర్‌బాబు రాజకీయాలలోకి ఆరంగ్రేటం వేశారన్నారు. తండ్రి ఆశయ సాధనలో అన్నకు వెన్నంటే ఉంటూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో శ్రీనుబాబు ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటారని అన్నారు. ప్రతి కార్యకర్తను తన సోదరభావంతో భావించి ఏకష్టం వచ్చిన నేనున్నానంటూ వెనుకుండి ప్రోత్సహిస్తారని అలాంటి గొప్ప మనసున్న అభిమాన నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కుటుంబ సమేతంగా ఆనందంగా జీవించాలని భగవంతున్ని కోరుకుంటూ దుద్దిళ్ల శ్రీనుబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబర్ నజీర్‌ఖాన్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గాదె రవీందర్, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, మాజీ ఎంపిటీసీ తాటి లచ్చయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, నాయకులు వేల్పుల తిరుపతి, వట్టెం రమేష్ నాయక్, సుదాటి సుగుణాకర్ రావు, మాడెం ప్రసాద్, గావిడి నగేష్, చకినాల రాజయ్య, గుంపుల వెంకటేష్, కొండగోర్ల అశోక్, రాజు నాయక్, రూబీన్ నాయక్, పిట్టల బాపు, సోషల్ మీడియా ఇంచార్జ్ పుట్టల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండ్డువగా శ్రీగోపయ్య సమేత శ్రీలక్ష్మీతిరుపతమ్మ కళ్యాణం

గార్ల, ఫిబ్రవరి24 ప్రభాతవార్త:

శ్రీ మదఖిలాండకోటి బ్రహ్మాండ నాయకులు కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీతిరుమలేశుని దివ్య తేజోరూపిని, జగన్మాత స్వరూపిని గోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతాంబ కళ్యాణం మండల కేంద్రంలో శ్రీలక్ష్మీతిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. మండల కేంద్రంలోని తెలంగాణ పవిత్ర ముని పాఖాల యేటి తీరమున కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా నెరసిన ప్రత్యక్ష కలియుగ జగన్మాత, శ్రీత్రిమాతా శక్తి స్వరూపిని, దివ్య ఆద్యాత్మిక ప్రభోదిని, యోగాగ్నిపునీత, విశ్వశాంతి కళ్యాణ కుంకుమశోభితురాలు శ్రీలక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం మాఘ శుద్ద పౌర్ణమి శనివారం రాత్రి 7.30గంటలకు అత్యంత వైభంగా



నిర్వహించారు. ప్రతియేటా గోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం జరుపడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ అర్చకులు శీలంశెట్టి రామభద్రయ్య, పండితులు తెలిపారు. వేదపండితులు రామశాస్త్రీ వేదమంత్రోత్సరణాలతో అమ్మవారికి, గోపయ్యస్వామిలకు అభిషేకాలు



జరిపించి, పట్టువస్త్రాలు పసుపు కుంకుమలు సమర్పించి వివిధ రకరకాల పూల మాలలతో వైభవంగా అలంకరించారు. శీలంశెట్టి రాంభద్రయ్య సుభద్ర దంపతులు, శీలంశెట్టి నవీన్ కీర్తి దంపతులు, బొమ్మిశెట్టి గోపినాథ్ మిందు దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమరి ్పంచి పీటల మీద కూర్చోని పూజలు నిర్వహించారు. మంగళవాయిద్యాలు, సన్నాయి మేళతాలాల నడుమ వేధపండిత బృందం వేదమంత్రోత్సవాలతో కళ్యాణ తంతు వైభవంగా నిర్వహించారు. భక్తులు పవిత్ర మునియేటి తీరమున స్నానములు ఆచరించి అమ్మ మదఖిలాండ కోటి బ్రహ్మాండ నాయక శ్రీతిరుపతమ్మ అమ్మా శరణు శరణు అంటు అమ్మవారి నామస్మరణాలతో మునియేటి ఆలయ ప్రా ంగణం మారుమ్రోగింది. భక్తులు భక్తిశ్రద్దలతో పాలు పాయసన్నాంతో తయారు చేసిన బోనములు అమ్మవారికి సమర్పించి దర్శించుకొని మొక్కులు తీర్చుకొని కళ్యాణం తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో భక్తులు శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్ దంపతులు, లక్ష్మీశెట్టి శ్రీనివాస్ దంపతులు, రామకోటేశ్వరావు దంపతులు, నవీణ్ కీర్తి దంపతులు, వెంకటేశ్వర్లు దంపతులు, శీలంశెట్టి రమేష్ దంపతులు, అత్యధికంగా భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.

## తొర్రూరు వార్త

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

నర్సింహులపేట,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



రాబోవు పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణ కొరకు ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాలను స్థానిక తహశీల్దార్ నాగరాజు మండలంలోని పలుగ్రామాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అర్ఐ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో అన్నదానం

చిన్నగూడూరు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త



మండల కేంద్రం నుండి ఇటీవల అయోద్యకు వెళ్లి వచ్చిన రామ భక్తులు శనివారం మండలకేంద్రంలోని రామాలయంలో అన్నదానం నిర్వహించారు. అయోద్య పవిత్రమైన పుణ్యస్థలమని, పునర్ నిర్మించినబడిన బాలరాముని ఆలయం అద్భుతంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాడిపల్లి నర్సయ్య, మోడం బిక్షం, సుదగాని వెంకటయ్య, గాడిపెల్లి సత్యనారాయణ, బొడపట్ల శంకరయ్య, దేశగాని వెంకన్న, కంచనపల్లి వెంకన్న, మండలి నర్సయ్య, తాళ్లపల్లి మధు, మాచర్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన ప్రభుత్వాలు

గార్ల, ఫిబ్రవరి16 ప్రభాతవార్త:

ఇంటికో ఉద్యోగం, యేటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తిచేస్తామని ఎన్నికల వాగ్దానాలు చేసి భర్తిచేయడంలో నిర్లక్ష్యం వహిస్తు యేండ్లు గడుపుతు నిరుద్యోగుల పాలిట శాపంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాపంగా మారాయని తెలంగాణ జనసమితి రాష్ట్రనాయకులు గిన్నారపు మురళి తారకరామారావు అన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగాల భర్తికి నోటిపికేషన్ అంటు ప్రకటనలు చేస్తు ఎన్నికలు ముగియగానే మొండిచేయి చూపిస్తు నిరుద్యోగుల జీవితాలతో చలగాటం ఆడుతున్నారని విమర్శంచారు. ప్రభుత్వ రంగసంస్థలను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని, దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతు గోవద చట్టాన్ని అడ్డుపెట్టుకొని బిజెపి, ఆర్ఎస్ఎస్ పార్టిలు గుండాలుగా వ్యవహారిస్తు దళితగిరిజనులు, మైనార్టిలపై దాధులు చేయిస్తు అమాయక ప్రజల ఉసురుపోసుకుంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు, నిరుద్యోగులు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

# ముగిసిన వనదేవతల పండుగ

## జనం నుండి వనానికి తరలిన తల్లులు

## దేవతలను దర్శించుకున్న మాజీ కేంద్ర మంత్రి

## చల్లబడ్డ చింతలగట్టు, గబ్బిలాలమడుగు

*గూడూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*





నాలుగు రోజుల పాటు భక్తులను అలరించే విధంగా అట్టహాసంగా కొనసాగిన వనదేవతల పండుగ ముగిసిపోయింది. గుండె నిండ భక్తితో తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్న భక్తులు మళ్లొచ్చే పండుగ దాకా తమను చల్లంగా చూడాలని వేడుకున్నారు. వనం నుండి జనంలోకి వచ్చి దర్శనమిచ్చిన దేవతలు జాతర ముగిసిన తర్వాత తిరిగి వన ప్రవేశం చేయడంతో శనివారం సాయంత్రం వరకు మండలంలోని వట్టెవాగు చింతలగట్టు, పాకాలవాగు గబ్బిలాలమడుగు జాతర ప్రాంగణాలు బోసిపోయాయి. ఈనెల 21 నుండి మేడారంకు అనుబంధంగా ఈ ప్రాంతాల్లో కూడా ప్రారంభమైన మహాజాతర నాలుగు రోజుల పాటు అంగరంగవైభవంగా కొనసాగింది. చింతలగట్టు జాతరకు తొలిరోజు మట్టెవాడ నుండి సారాలమ్మ, జగన్నాయకులగూడెం నుండి పగిడిద్దరాజు, గోపాలపురం నుండి నాగులమ్మ, గొరిమిళ్ల నుండి జంపన్న, కొమురంభీంనగర్ నుండి గోవిందరాజులు, గబ్బిలాలమడుగు జాతరకు బొల్లెపెల్లి నుండి సారాలమ్మ, మచ్చర్ల నుండి పగిడిద్దరాజు, దామరవంచ నుండి నాగులమ్మ, బ్రాహ్మణపల్లి నుండి గోవిందరాజులు, పాకాలవాగు అవతలి ఒడ్డునుండి జంపన్న దేవతలను గద్దెలపైకి తరలించారు. ఆ తెల్లవారి సమ్మక్కతల్లిని సూర్యుని గుట్ట నుండి చింతలగట్టుకు, కుచ్చలగుట్ట నుండి గబ్బిలాలమడుగు జాతరలకు తరలించి గద్దెలపైకి చేర్చారు. దేవతల ఆగమన ప్రక్రియ ఆద్యంతం భక్తుల కేరింతలు, పూనకాల మధ్య ఉద్విగ్నభరితంగా కొనసాగగా నాలుగు రోజుల పాటు లక్షల సంఖ్యలో భక్తులు దేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కాగా శనివారం నాటితో జాతర ముగిసిపోగా ఆయా ప్రాంగణాల్లో గద్దెలపై ఉన్న దేవతలను సంబంధిత వంశీయులు, పూజారులు, వడ్డెరల ఆధ్వర్యంలో యధాస్థానాలకు తరలించారు. జాతర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి జాతర కమిటీ అధ్యక్షుడు పెనక నాగయ్య, ప్రధాన పూజారి, పూజారుల కమిటీ అధ్యక్షుడు దారం సిద్దులు కృతజ్ఞతలు తెలిపారు.

# బస్సుల కోసం భక్తుల పడిగాపులు

## రోడ్ల ప్రక్కనే వేచి ఉన్న భక్తులు

*మంగపేట ఫిబ్రవరి24, ప్రభాతవార్త*



మేడారం జాతరకు వచ్చిన భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు కొంత వరకు విఫలమయ్యారనే చెప్పాలి. అధికారుల సమన్వయ లోపంతోనే భక్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అమ్మవార్లను దర్శించుకుని తిరుగు ప్రయాణంలో భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున బస్సులను నడుపుతున్నారు. అయితే అమ్మవార్ల దర్శనం అనంతరం వారు తిరుగు ప్రయాణంలో బస్సులు సమయానికి లేక పోవడంతో భక్తులు వారి వెంట తెచ్చుకున్ని సామాన్లతో రోడ్డు ప్రక్కన, బస్సులు వచ్చే ప్రదేశంలో గంటల కొద్ది వేచిచూడాల్సి వస్తుంది దీనితో భక్తులు విసుగు చెందుతున్నారు. బస్సులను వెంట వెంటనే నడిపి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.

# తిరుగు ప్రయాణంలో భక్తులు, కాళీ అవుతున్న మేడారం

*మంగపేట ఫిబ్రవరి24, ప్రభాతవార్త*






మేడారం జాతర చివరి అంఖానికి చేరుకోవడంతో శుక్రవారం, శనివారం వన దేవతలు గద్దెల మీదే ఉండటంతో భక్తులు పెద్ద ఎత్తున మొక్కులు చెల్లించుకుని తిరుగు ప్రయాణం అయ్యారు. దీనితో మేడారం ఖాళీ అవుతుంది. సమ్మక్క-సారలమ్మ వన దేవతలను దర్శించుకున్న భక్తులు తిరుగు ప్రయాణం చేస్తున్నారు. అక్కడ ఉండటానికి ఏర్పాటు చేసుకున్న గుడారాలను ఖాళీ చేస్తున్నారు. మేడారంలో ఎక్కడ చూసినా ఖాళీ చేసిన గూడారాలే కనిపిస్తున్నాయి. మేడారానికి వచ్చే భక్తులు సారలమ్మ-సమ్మక్క వచ్చే రోజు నుండి గద్దెల మీద మొక్కులు చెల్లించుకుని మూడు రోజుల అనంతరం తనివితీరా అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని భక్తులు శుక్రవారం నుండి తిరుగు ప్రయాణం చేస్తున్నారు. గత వారం రోజులుగా మేడారం పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిట లాడాయి. శనివారం జాతర ముగియడంతో భక్తులు వారి ఇళ్ళకు బయలు దేరారు. గద్దెల నుండి బస్ స్టాండ్ వరకు ఎక్కువ దూరం ఉండటంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీరా బస్టాండ్‌కు రావడంతో అక్కడ గంటల తరబడి వేచి ఉండటం, బస్సుల్లో ఎక్కిన తర్వాత గంటల తరబడి ట్రాఫిక్‌లో ఉండటంతో భక్తులు చిన్న చిన్న పిల్లలు, వృద్దులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.




# బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర కార్యదర్శిగా రాంబాబు

*గూడూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



మండలంలోని మర్రిమిట్ట శివారు దస్రుతండాకు చెందిన గుగులోతు రాంబాబునాయక్ బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియామకమయ్యారు. గత కొంత కాలంగా గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడిగా కొనసాగతున్న రాం బాబు పార్టీకి అందిస్తున్న సేవలను ధృష్టిలో ఉంచుకొని ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర కమిటీలో ఆయనకు అవకాశం కల్పించారు. కాగా తనకు రాష్ట్రస్థాయి భాధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్‌కు సహకరించిన ఇతర పార్టీ పెద్దలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులను ఉన్నతస్థాయిలో నిలబెట్టేది చదువే

*కేసముద్రం రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే ఆ చదువే రేపటి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలబెడుతుందని సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థపకులు చిలువేరు సమ్మయ్యగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని తిమ్మంపేట కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు పరీక్షల ప్యాడ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యం దిశగా ప్రయాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నీలిమ, రాములు, వీరేందర్, సుష్మ, రహిమా, సృజన, అనిత, అపర్ణ, స్నేహలత, వసంత, శ్రీనివాస్, పెంటయ్య, కవిత, జ్యోతి, కవిత, కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

*కేసముద్రం రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మండలపార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని తౌర్యతండా జిపి పరిధిలోని దుబ్బతండాలో ఇజిఎస్ నిధుల నుండి మంజూరైన సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు దయాకర్, రాము, మంగమ్మ, రామ్, చంద్రు, భూక్య రాము, రమేష్, బాబులాల్, శ్రీధర్, హర్య, సునితరాజు, వాగ్య, వీరన్న, అశోక్, మైబు, రాము, భీమా తదితరులు పాల్గొన్నారు.

# జనం నుంచి వనంలోకి వెళ్లిన వనదేవతలు

**-ముగిసిన సమ్మక్క-సారలమ్మల జాతర**
**-అమ్మవార్లను దర్శించుకున్న లక్షలాది మంది భక్తులు**
**-పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన వివిధ శాఖల అధికారులు**

ప్రభాతవార్త-పరకాల:



భక్తుల కొంగు బంగారమైన సమ్మక్క-సారలమ్మ జాతర శనివారం జనం నుండి వనదేవతలు వనంలోకి వెళ్లడంతో ముగిసింది. ఈ నెల 21, 22, 23 తేదీల్లో జరిగిన సమ్మక్క-సారలమ్మ జాతరకు డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో వెలిసిన గద్దెల వద్దకు లక్షలాది మంది భక్తుల తరలివచ్చి వనదేవతలను దర్శించుకొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. తలనీలాల సమర్పణతో పాటు బంగారం(బెల్లం) వోడు బియ్యాన్ని తల్లులకు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సమ్మక్క-సారలమ్మ గద్దెలను ఏర్పాటు చేసి భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించి ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా జాతర ప్రశాంతంగా ముగిసేలా అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టడంతో జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసింది. వేలాది మంది భక్తులు గద్దెలపై వెలిసిన వనదేవతలకు మొక్కులు చెల్లించుకొని తిరుగు ముఖం పట్టారు. అదేవిధంగా అగ్రహంపాడ్, పులిగిల్ల, కంఠాత్మకూర్, కౌకొండ, జోగంపల్లి గ్రామాల్లో కొలువైన సమ్మక్క-సారలమ్మలను భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శనం చేసుకొని తమ మొక్కులను చెల్లించుకున్నారు. పలు ప్రాంతాల్లోని వెలిసిన వనదేవతలను తిరిగి వనానికి తీసుకువెళ్లే కార్యక్రమం దేవాదాయ శాఖ అధికారులతో పాటు ఆయా గద్దెలను ప్రతిష్టించిన కమిటీ సభ్యులు కోయ పూజారుల సమక్షంలో కుంకుమ భరణి రూపంలో ఉన్న సమ్మక్కతో పాటు సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజులను తిరిగి వన ప్రవేశం చేయడంతో గత మూడు రోజుల నుండి కొనసాగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర పరిసమాప్తమైంది. వన దేవతలు వన ప్రవేశం చేసినప్పటికీ చాలా మంది భక్తులు గద్దెలకు వచ్చి మొక్కులు చెల్లించుకుటున్నారు. పలుచోట్ల భక్తులందరు అమ్మవార్లను వన ప్రవేశం చేసే కార్యక్రమంలో పాల్గొని గద్దెల నుండి వన ప్రవేశం జరిగే కంకవనం వరకు తల్లుల వెంట వెళ్లి వనదేవతలకు మొక్కులు చెల్లించుకొని, మరో రెండు సంవత్సరాల తర్వాత తమకు దర్శనం ఇవ్వాలని కోరుతూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.

# బీసీ ఉద్యమానికి అండగా ఉంటాం

మొదటి పేజి తరువాయి :

వాటా సాధన కోసం మార్చి ఒకటి నుండి మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం మిరిగోన్‌పల్లి వీర యోధుల పండుగ సాయన్న జన్మస్థలం నుండి ప్రారంభమయ్యే బీసీ మహాపాదయాత్రకు హాజరుకావాలని శనివారం ఆయనను హైదరాబాద్‌లో కలిసి ఆహ్వానించిన సందర్భంగా ఆల్‌ఇండియా ఓబీసీ జాక్ బృందంతో హరీష్‌రావు మాట్లాడుతూ కుల జనగణన, మహిళా బిల్లులో బీసీ కోటా రిజర్వేషన్లపై 50 శాతం వాటా ఎత్తివేతతో పాటు చట్ట సభల్లో బీసీ వాట కోసం ఆల్‌ఇండియా ఓబీసీ జాక్ చేస్తున్న పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎటిగడ్డ అరుణ మాట్లాడుతూ సకల సామాజిక రంగాల్లో మేమెంతమందిమో మాకంత వాట కోసం ఉద్యమిస్తున్న బీసీ సంఘాలకు మా మద్దతు ఉంటుందని బీసీలకు చట్టసభల్లో వాటాకోసం చేయనున్న పాదయాత్రలో భాగస్వాములవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్‌ఇండియా ఓబీసీ



జాక్ చైర్మన్ సాయిని నరేందర్, వైస్ చైర్మన్ వెలుగు వనిత, హిందు మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు పాల్గొన్నారు.

# ముసాయిదా జాబితాను విడుదల చేసిన కలెక్టర్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

ఎమ్మెల్సీ ఓటర్ల ముసాయిదా జాబితాను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ మమేందర్‌జీ శనివార విడుదల చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ ఓటర్ల ముసా యిదా జాబితా, సీడీలను ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులకు అంద జేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, మాట్లాడుతూ ఉమ్మడివరంగల్, ఖమ్మం, నల్గొండ గ్రాడ్యుయేట్స్ నియోజక వర్గ ఓటర్ల ముసాయిదా జాబితాను మండల తహసీల్దార్ కార్యాల యం, ఆర్డీవో కార్యాలయం, సంబంధిత పోలింగ్ స్టేషన్లలో ప్రదర్శించినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ రోజు నుంచి మార్చి 14 వరకు సంబంధిత ఏఈర్వోలకు అందజేయాలన్నారు. అభ్యంతరాలను మార్చి 29 వరకు పరిశీలించి ఏప్రిల్ 4వ తేదిన తుది ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరుగుతుందన్నారు.



హనుమకొండ జిల్లాలోని 11 మండలాల పరిధిలో 99 పోలింగ్ స్టేషన్లను గుర్తించినట్లు అదేవిధంగా ఇప్పటి వరకు 39,167 మంది పట్టభద్రులు ఓటు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నేహాల్, రజినీకాంత్, మణి, లక్ష్మణ్, జైపాల్‌రెడ్డి తదితరులతో పాటు ఎన్నికల విభాగం సూపరిడెంట్ ప్రసాద్‌రావు, నాయబ్, తహసీల్దార్ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ అన్వేష్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలను పొత్తిళ్లలో పెట్టుకుని కాపాడుకుంటాం

**జాతర విజయవంతానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు**
**మంత్రి కొండా సురేఖ**

వరంగల్, ప్రభాతవార్త :

సమ్మక్క-సారాలమ్మ అమ్మవార్ల కుంకుమ భరిణి అంత పవిత్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను పొత్తిళ్లలో పెట్టుకుని కాపాడు కుంటా మని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం మంత్రి ప్రకటన విడుదల చేశారు. మేడారం జాతరను భక్తులు అనుక్షణం ఆస్వాదించేలా జాతరను వియవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మహా జాతరను ద్విగిజయవంతంగా పూర్తి చేశామని మంత్రి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతా ధికారులు జాతర పనుల ముందు నుంచే ప్రణాళికాబద్ధంగా చేపట్టడంతో భక్తులు అమ్మవార్లను ప్రశాంతంగా దర్శించుకుని తిరుగు ప్రయాణ మయ్యారని తెలిపారు. కోట్లాది భక్తులతో పోటెత్తిని ఈ మహా జాతరలో తెలిసీ తెలియక భక్తులు ఏమైనా ఇబ్బందులకు గురైతే పెద్ద మనసుతో క్షమించాలని కోరారు. సమ్మక్క-సారలమ్మ దయ తెలంగాణ ప్రజలపై ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.



## మేడారం సమ్మక్క సారక్కలను దర్శించుకున్న డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

ములుగు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :



బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గురువారం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ లను ములుగు జిల్లా బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ భూక్య జంపన్న నాయక్ ఆధ్వ ర్యంలో దర్శించు కున్నారు. ములుగు సమీపంలోని గట్టమ్మ తల్లిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ములుగు నుండి మేడారం బయలుదేరి పోయి జంపన్న వాగులో స్నానాలు ఆచరించి గద్దెల వద్దకు వెళ్లి తల్లులకు నిలువెత్తు బంగారం, పసుపు కుంకుమలు సమర్పించి, హుండీలో కానుకలు వేసి తన మొక్కులు చెల్లించుకున్నారు.

## జనం నుండి వనంలోకి అమ్మవార్లు

**-నేడు హుండీల లెక్కింపు**
**-శాంతంగా ముగిసిన జాతర**

చిట్యాల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



గత మూడు రోజులుగా ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగిన వెంచరామి సమ్మక్క- సారలమ్మ పూరేడుగుట్ట జాతర శనివారం ప్రశాంతంగా ముగిసింది. తల్లులను వైభవోపేతంగా జనం నుండి వనంలోకి తరలించారు. భక్తులు అర్పించిన కానుకల హుండీలను జాతర కమిటీ, పోలీసుల ఆధ్వ ర్యంలో వెంచరామి ప్రాథమిక పాఠ శాలలోకి తరలించినట్లు ఎండోమెంట్ అధికారి నాగేశ్వరరావు తెలి పారు. అమ్మవార్ల వన ప్రవేశంతో జాతర ప్రశాంతంగా ముగిసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. జాతర సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలను ఆదివారం లెక్కించనున్నట్లు వారు తెలిపారు. కమిటీ సభ్యులతో పాటు కాంగ్రెస్ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు మూల శంకర్ గౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

మహబూబాబాద్,ఫిబ్రవరి24,ప్రభాతవార్త

పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్స వ్‌టోప్పో అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో మార్చి 3న నిర్వహించే పల్స్ పోలియోను విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలు 62071మంది చిన్నారులు ఉన్నారని వారందరికి పోలియో చుక్కలు అందజేవిధంగా వైద్యాధికారులు కృషిచేయా లన్నారు. ఆ రోజు అందుబాటులో లేని వారు మార్చి 4,5వ తేదీలలో ఇంటింటి సర్వే చేపట్టి చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు సిబ్బంది పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో రమాదేవి, జిల్లా వైద్యాధికారి అంబరీష, మున్సిపల్ కమీషనర్ రవీందర్, ఎసిఈ అధికారి శ్రీరాములు, డివిజనల్ పంచాయతీ అధికారి గంగాభవాని, విద్యుత్‌శాఖ ఎడిఈ ఇందిర, పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ విజయకుమార్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

